ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారం, జూన్ 4, 2011

13 వ శా. స. VII (II) సమావేశం, వాల్యూం -- VI నంబరు -- 1

శక సంవత్సరం - 1933, జ్యేష్ఠం -14

## SATURDAY, THE 4th JUNE, 2011

**13 L.A. VII (II) SESSION, VOL— VI No. - 1**

**14 - JYESHTHA , 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశ కాలపు రెండవ సమావేశం : మొదటి రోజు)**

**శనివారం, జూన్ 4, 2011**

**సభ ఉ. గం. 11.00 లకు ప్రారంభమైనది**

( గౌ. తాత్కాలిక సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. గౌ. సభాపతి ఎన్నిక
2. పదవీ స్వీకారం చేసిన గౌ.సభాపతికి అభినందనలు
3. గౌ. ఉప సభాపతి ఎన్నిక
4. పదవీ స్వీకారం చేసిన గౌ. ఉప సభాపతికి అభినందనలు

---------

ఉ.11.00

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

**శని వారం, జూన్ 4 వ తేదీ , 2011**

(సభ ఉదయం 11.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ తాత్కాలిక సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

( సభ ప్రారంభంకాగానే జాతీయ గీతం ప్రారంభమైంది. జాతీయ గీతం అసంపూర్తిగా వినిపించేసరికి సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. )

## గౌ. సభాపతి ఎన్నిక

మిస్టర్ ప్రోటెం స్పీకర్ (శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి): జాతీయ గీతం అంటే అందరికీ గౌరవం వుంది. దానిని వాళ్లు ప్లే చేశారు. అంతకు తప్ప మరొకటి కాదు. ఈ రోజు ఎజెండా ప్రకారం స్పీకరు గారి ఎలక్షన్‌లో బ్యాలెట్ అనే మాట వుంది. అది సీక్రెట్ బ్యాలెటా లేక ఓపెన్ బ్యాలెటా అన్న విషయమై నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది. మనకు పవిత్రమైనటువంటి ఉభయ సభలూ ఎప్పుడూ కూడా 'రెయిజింగ్ ఆఫ్ హ్యాండ్స్' లేదా నిలబడి వాళ్ల ఆమోదాన్ని చెప్పడం జరుగుతోంది. ఈ రోజు దానిని మేం అమలు చేయాలని, 'థరో'గా చూసుకున్న తర్వాతనే నిర్ణయానికి రావడం జరిగింది. అయితే, ఇక్కడ చిన్న అమెండ్‌మెంట్ తీసుకు రావలసిన అవసరం వుంది. అందుకని అమెండ్‌మెంటును తీసుకు రావలసిందిగా మినిస్టరు గారిని కోరుతున్నాను.

(తెలుగు దేశం పార్టీకి చెందిన సభ్యులు తమకు పాయింటాఫ్ ఆర్డరుకు అవకాశం యివ్వవలసిందిగా కోరుతూ సభకు అంతరాయం కల్పించారు. )

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (నగరి): సార్, మీరు స్పీకర్ ఎన్నిక కోసం బులిటెన్ యిచ్చారు. మా ముందు పెట్టారు.

In case more than one Member is nominated, the Assembly will proceed to elect the Speaker by ballot. The Secretary calls the names of the Members according to the order in which their names appear in the alphabetical list, and as each Member approaches his seat a ballot paper will be handed over to the Member. After getting the ballot paper the Member is requested to go into either of the voting compartments, to record the vote by putting the distinguishing mark against the names of the candidate of their choice and after doing so, deposit the

ballot paper in the ballot box kept on the Secretary's table and then return to the respective seat and remain silent. After completion of voting, counting of ballot papers will commence. The Secretary, Deputy Secretary and the Assistant Secretary will count the votes in the Chamber itself. The Tellers nominated, will watch the interest of their respective candidates. After counting, the result will be announced by the Speaker. The Members are requested to maintain silence and also remain in their seats till the entire election process is over.

Sir, this is the bulletin issued by you. You should not go back from this. ప్రొసిజర్ చెప్పారు. ఒక తూరి ఎలక్షన్ నోటిఫికేషన్ యిచ్చిన తర్వాత మీరు వెనుకకు పోవడం మంచిది కాదు. మీరు యిచ్చిందే యిది. మరి ఎందుకు మారుస్తున్నారు? మీకు ఎందుకు కన్ఫ్యూజన్ వచ్చింది. శాసన సభ్యులను ఎందుకు కన్ఫ్యూజన్‌లో పెడుతున్నారు? ఇది అసెంబ్లీ గౌరవాన్ని దిగజార్చేదిగా వుంది తప్ప పెంచేది మాత్రం కాదు. మా పార్టీ, మా నాయకులం ఎప్పుడూ కూడా ఓపెన్ బ్యాలెట్ అనే చెబుతున్నాం. మా నాయకులు మేము ఎప్పుడూ అదే చెబుతున్నాం. రాజ్యసభ ఎన్నికలలో గాని, ఎమ్మెల్సీల ఎన్నికలలోగానీ పార్టీపరంగా ఎన్నిక అయిన తర్వాత ఓపెన్ బ్యాలెట్ ప్రకారం ఎన్నిక అవ్వాలన్నదే, మా నాయకుల, మా పార్టీ సిద్ధాంతం. కానీ మీరే దానిని మారుస్తున్నారు. మీరు ఆ విషయాన్ని 'రిటెన్' లో యిచ్చారు. (వ్రాతపూర్వకంగా యిచ్చారు.) ఆ విధంగా యిచ్చిన తర్వాత 'యు షుడ్ నాట్ గో బ్యాక్'. . ఎందుకు ఆ విధంగా చేస్తున్నారు?

(అంతరాయం )

మిస్టర్ ప్రోటెం స్పీకర్ : దయచేసి వినండి. మేం యిచ్చినటువంటి ఆర్డరునే, దాని ప్రకారమే మా సెక్రటరీ గారు నోటిఫికేషన్ ఇష్యూ చేశారు. అయితే, తర్వాత పార్లమెంటులో వున్నటువంటి విధానం మా దృష్టికి వచ్చింది. కాబట్టి, దానిని సరిచేసుకునేటటువంటి అధికారం నాకు వుంది కాబట్టి , సుప్రీం కోర్టు జడ్జిమెంటు కూడా వుంది కాబట్టి ఈ విధంగా చేస్తున్నాము. ' ఇటీజ్ వెరీ క్లియర్' .

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : సుప్రీం కోర్టు జడ్జిమెంటును మంత్రి గారిని చదవమని చెప్పండి సార్. ప్రొసెస్ బిగిన్ అయిన తర్వాత యిలా ఎలా చేస్తారు?

మిస్టర్ ప్రోటెం స్పీకర్ : నో. నో . ప్రొసెస్ బిగిన్ కాలేదు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : మీకు గెలవము అనే అనుమానం వచ్చిందా?

మిస్టర్ ప్రోటెం స్పీకర్ : నో. నో. ప్రొసెస్ బిగిన్ కాలేదు. మీరన్న విధంగా మాకు ఎటువంటి అనుమానం లేదు. నాకు కె.ఇ. కృష్ణమూర్తి గారు అయినా అభ్యంతరం లేదు. ఎవరైనా అభ్యంతరం లేదు. ప్రొసెస్ బిగిన్ కాలేదు.

SRI P. ASHOKA GAJAPATHI RAJU: Sir, I am on a Point of Order.

MR. PROTEM SPEAKER: You are all experienced people and know about the things.

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, ఈ రోజు ఒక మంచి ట్రెడిషన్‌ను కాపాడే ప్రయత్నంలో,

Sir, with your permission, I beg to move:

"That under Rule-368 of the Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, Sub-rules 5 to 9 of Rule-7 may be suspended and election to the office of the Speaker and the Deputy Speaker shall hold by Division."

MR. PROTEM SPEAKER: Motion moved. Now, the question is:

"That under Rule-368 of the Rules of Procedure and Conduct of Business of Andhra Pradesh Legislative Assembly, Sub-rules 5 to 9 of Rule-7 may be suspended and election to the office of the Speaker and the Deputy Speaker shall hold by Division."

(Pause)

The motion was adopted and under Rule-368, Sub-rule 5 to 9 of Rule-7 have been suspended for the election of the office of the Speaker and the Deputy Speaker by Division Vote.

ఉ.11.10

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు పోడియం వద్దకు దూసుకొచ్చి – స్పీకర్ ఎన్నికకు సంబంధించి అవలంభిస్తున్న పద్ధతిపై ప్రొటెమ్ స్పీకర్‌తో వాగ్వాదానికి దిగారు.)

SRI P ASHOKA GAJAPATHI RAJU (Vizianagaram): Sir, what is this? The motion was adopted and the election of the Speaker has been declared, without the House being in order.

(Interruptions)

What is this? There is no Parliamentary Democracy here.

MR. PROTEM SPEAKER: If you are so particular about division vote, I have no objection in conducting it.

SRI D SRIDHAR BABU: Sir, we have no objection for division vote, if they insist for that.

SRI P ASHOKA GAJAPATHI RAJU: Sir, what is this? I am on a Point of Order. You have not allowed me. You can not even take the Leader of the Opposition into confidence. Kindly allow him to speak.

MR. PROTEM SPEAKER: Ok, I will allow him to speak, provided all the Members standing at the podium will resume their seats.

(ప్రొటెమ్ స్పీకర్ సూచన మేరకు టిడిపి సభ్యులు పోడియం నుంచి వెనక్కి వెళ్లి తమ తమ సీట్లలో ఆశీనులయ్యారు.)

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, మీరు అందరి కంటె సీనియర్ సభ్యులనే ఉద్దేశంతో మిమ్ములను ప్రొటెమ్ స్పీకర్‌గా పెట్టారు. ఈ రోజు ఏ ప్రొసీజర్ పెట్టాలన్నది ... ఒక మంచి కోసం మీరు ప్రొసీజర్ మార్చినా మేము కూడా సంతోషిస్తాం . ఎందుకంటే మొదటి నుంచీ కూడా చాలా స్పష్టంగా వున్నాం . ఒక పార్టీ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే లేదా ప్రజాప్రతినిధి – ఓటు వేసేటప్పుడు తప్పకుండా ఆ పార్టీ నిబంధనలకు అనుగుణంగా ఓటు వేయాలన్నది చాలా ...

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

వాళ్లకు చేతకాక పోతే నేనేమీ సమాధానం చెప్పలేను. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు మీ చేతకాని తనంతో . అది కరెక్టు కాదు. ఈ రోజు మేము ఇక్కడ ఉండవచ్చు, మీరు అక్కడ ఉండవచ్చు, లేదా మేము రేపు అక్కడ వుండవచ్చు. అది వేరే విషయం . ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి.

(ఈ దశలో అధికార పక్షం నుంచి ... ఆహా, ఓహో అని అన్నారు.)

ఆహో అంటే అయిపోదయ్యా ! అది గుర్తు పెట్టుకోండి. ముందు విసే ఓపిక ఉండాలి. రాష్ట్ర ప్రజానీకం మొత్తం చూస్తున్నారు. ఈ రోజు మేము కూడా డిమాండ్ చేశాం . మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపిటిసిలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షలు, రూ.15లక్షలు ఇచ్చారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. మనం సిగ్గుతో తలదించుకోవాలని ఇదే హౌస్‌లో చెప్పాం . ప్రజాప్రతినిధులను కొనే పరిస్థితి వస్తోంది. Manipulate చేసే పరిస్థితి వస్తోంది. ఇంకొక ప్రక్క ఎక్కడికక్కడ బజారులో పశువుల మాదిరిగా ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను కొనే పరిస్థితి వస్తే అది ఎంత దారుణమో మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ఇంత వరకు జరిగాయి, మేము చాలా సార్లు చెప్పాం . మేము ఇంకొక అడుగు ముందుకు వేసి మరొక మాట చెప్పాం . ఎవరికైనా పార్టీ సిద్ధాంతాలపై ఇష్టం లేకపోతే రాజీనామా చేసి, మళ్లీ పోటీ చేసి ఎన్నికై రమ్మని చాలా స్పష్టంగా డిమాండ్ చేశాం . ఎవరైతే పార్టీ పొజిషన్‌లో ఎంపిక/ఎన్నికవుతున్నారో, లోక్‌సభ సభ్యులు గానీ, రాజ్యసభ సభ్యులు గానీ, ఎమ్మెల్సీలు గానీ ఎన్నికైన/ఎంపికైన తర్వాత, దామాషా ప్రకారం .. ఈ రోజు రాజ్యసభలో ఓపెన్ బ్యాలెట్ పెట్టారు. ఆ విషయంపై ఈ హౌస్‌లో ఒక తీర్మానం పాస్ చేసి ...... అధ్యక్షా, మీరే ఆ కౌన్సిల్ బిల్లు తెచ్చారు. ఆ కౌన్సిల్ బిల్లుకు సంబంధించి సీక్రెట్ బ్యాలెట్ పెట్టారు. మొన్న ఎలక్షన్స్‌లో మీ పార్టీకి సంబంధించి కూడా చూశారు. ఎవరికీ మంచిది కాదు. ఒక పార్టీ నుంచి ఎన్నికై వేరే పార్టీకి ఓటు వేయడమన్నది చాలా దారుణం, అప్రజాస్వామికం, నీతి మాలిన చర్య, పనికి రాని చర్య అని గట్టిగా చెబుతున్నాను. మీరు ఆలోచించ వలసిందేమంటే .. నిన్న మీరొక బులిటెన్ ఇచ్చారు, నామినేషన్లు పిలిచారు. బులిటెన్ ఇచ్చిన తర్వాత మీరు ఈ రోజు ప్రొసీజర్ మార్చుకున్నారు. ప్రొసీజర్‌ను మార్చుకున్నపుడు ఈ హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకుండా ఏక పక్షంగా నిర్ణయం చేయడం ఎంత వరకు సబబు అధ్యక్షా? మీకు అధికారం వుంది. ఆ అధికారాన్ని ఈ హౌసే మీకు ఇచ్చింది. అయితే ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే అధికారం మీకు లేదు. ఇక్కడ సభ్యులలో మీరు సీనియర్ కాబట్టి మిమ్ములను ప్రొటెమ్ స్పీకర్‌గా ఎంపిక చేసిన తర్వాత మీకు సర్వాధికారాలున్నాయి . అధ్యక్షా, ఎన్నికలకు సంబంధించి ఒక రూలుంది. ప్రాసెస్ స్టార్ట్ అయిన తర్వాత కోర్టులు కూడా interfere కావు ఎన్నికల ప్రొసీజర్‌లో . అలాంటిది మీరు మార్చుకున్నారు . మార్చుకున్న తర్వాత అన్ని పార్టీలను పిలిపించి ... in the interest of the democracy ఈ మాదిరిగా జరిగిందని చెప్పాలి లేదా నోటిఫికేషన్‌ను క్యాన్సిల్ చేసి , అందరి కన్‌సెంట్ తీసుకుని మళ్లీ రివైజ్డ్ బులిటెన్ ఇచ్చి, మళ్లీ నోటిఫికేషన్ మీరు ఇచ్చి వుంటే మాకు అభ్యంతరం ఉండేది కాదు. ఇది స్పీకర్ ఎన్నిక, ఇద్దరిని పెట్టారు. మేము నామినేషన్ వేశాం, వాళ్లూ నామినేషన్ వేశారు. మేము అది కూడా చెప్పాం . వ్యక్తిగత వ్యతిరేకతతో ఇది చేయడం లేదని నేను చాలా స్పష్టంగా, రికార్డు ప్రకారం చెప్పాను. ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే మేము నామినేషన్ వేశామని చాలా స్పష్టంగా చెప్పాం, కె.ఇ.కృష్ణమూర్తి గారిని స్పీకర్ పోస్టుకు పోటీకి పెట్టి ఎనౌన్స్ చేశాం, అలాగే డెప్యూటీ స్పీకర్‌కు సంబంధించి కూడా ఎనౌన్స్ చేశాం . మీరు ప్రొసీజర్‌కు సంబంధించి " డివిజన్ '' అన్నారు. తకీమని లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు లేస్తారు, పేర్లను చదివేస్తారు ఏకపక్షంగా . మీరు ఇమ్మీడియేట్‌గా ఓటింగ్‌కు వెళ్లిపోయారు. మామూలుగా గవర్నమెంట్ ఒక ప్రపోజల్ పెట్టి ... అధ్యక్షా! ఇది ఎన్నిక . స్పీకర్ ఎన్నికకు సంబంధించి మేము అభ్యర్థిని పెట్టి నామినేషన్ వేస్తే, దాన్ని మీరు తీసుకున్న తర్వాత , రెండు నామినేషన్లు ఉన్నపుడు.... వాయిస్ ఓటు ఇస్తారా లేక ఇంకొకటి ఇస్తారా, ఏమి ఇస్తారో చెప్పకుండా , డివిజను పెట్టేసి వాళ్లు " yes" అన్నారు, మీరు "no" అన్నారు, ఇక అయిపోందనంటే ... కనీసం మా అభ్యర్థిని కన్సిడర్ కూడా చేయలేని పరిస్థితి వస్తే ఇదెక్కడి ప్రజాస్వామ్యం? మీరు ఆలోచించండి, మీ ఆత్మను ఒకసారి అడగండి.

(ఈ దశలో టిడిపి సభ్యులు .. షేమ్,షేమ్.. అని అన్నారు)

మీ conscious ప్రకారం పని చేయండి. మంద బలం ఉందని ప్రజాస్వామ్యంలో ఏదంటే అది చేయలేరు. అది గుర్తు పెట్టుకోవాలి. ప్రజలు వాచ్ చేస్తున్నారు. మంద బలంతో ఏమైనా చేస్తామంటే అది జరగదు. అందుకే మిమ్ములను అడుగుతున్నాను. ఆల్‌రెడీ నోటిఫికేషన్ ఇచ్చారు. మీరు క్లారిఫికేషన్ ఇవ్వండి. మేము చాలా స్పష్టంగా చెప్పాం . పోటీ ఉంది, దీనికి ఏమి ప్రొసీజర్ పెడతారో ఎనౌన్స్ చేయండి. తర్వాత మీరు ఏమి చేస్తారో అది చేయండి. మేము కూడా సహకరిస్తాం . కనీసం మీ లెజిస్లేచర్ సెక్రటేరియట్‌నైనా క్లారిటీతో పని చేయవలసిన అవసరం వుంది. ఇక్కడ కూడా chaos వస్తే చాలా ప్రమాదం వస్తుంది. ప్రజాస్వామ్యంపై అపనమ్మకం వస్తుంది. దయచేసి దీన్ని కన్సిడర్ చేయవలసిందిగా మిమ్ములను కోరుతున్నాను.

మిస్టర్ ప్రొటెమ్ స్పీకర్: చంద్రబాబు నాయుడు గారు చెప్పింది కొంత వరకు సమంజసంగానే వుంది. ఇది నావైపు నుంచి జరిగిన తప్పే తప్ప సెక్రటరీ ఆఫీసు చేసిన తప్పు కాదని మీకు మనవి చేస్తున్నాను. ఉదయమే ఇచ్చిన నోటిఫికేషన్ ఇది. సుప్రీంకోర్టు జడ్జిమెంట్లు, పార్లమెంటు ప్రొసీజర్ నా దృష్టికి వచ్చిన తర్వాత దాన్ని సరిజేసుకుంటే బాగుంటుందనే ఉద్దేశంతో నేను ఈ ప్రొసీజర్‌ను మొదలు పెట్టించానే తప్ప దీంట్లో ఎవరినో కించపరచాలనో, లేక హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకూడదనే మాట కాదు. నిజంగా ఇప్పుడు అమెండ్‌మెంటు తీసుకురావడంలోనే ఈ హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని నిర్ణయం చేయడం జరిగిందని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): సార్, మనకు ఏదైతే రూల్ ఉండిందో దాన్ని సస్పెండ్ చేస్తూనే మోషన్ మూవ్ చేయడం జరిగింది. దీనికి రెండు ప్రధానమైన సుప్రీంకోర్టు జడ్జిమెంట్ల ద్వారా బ్యాలెట్ అంటే ఏమిటి, సీక్రెట్ బ్యాలెట్ అంటే ఏమిటన్నది స్పష్టంగా చెప్పడం జరిగింది. రెండు parts మాత్రం నేను చదివి వినిపిస్తాను.

ఉ.11.20

SRI N. KIRAN KUMAR REDDY : “In view of it not being the requirement of the Constitution as in the case of election of the President and the Vice President, it was permissible for the Parliament when passing the Legislations like the Representatives of the People’s Act to provide otherwise ie., to choose between the system of secrete ballot and open ballot. Thus, from this angle it is difficult to hold that there is constitutional infirmity in providing open ballot system for the Council of States.” This is one part of it.

The second part of it is that every vote on the motion inside the House is by a open ballot. The election of Speaker, Deputy Speaker of the House of the People, and the Chairman and Deputy Chairman of the Council of State is by division.” That is the system of open ballot. ఇంత స్పష్టంగా, ఇంత క్లారిటీతో ఉంది. స్పష్టంగా సుప్రీంకోర్టు 2006 లో జడ్జిమెంట్స్ క్లియర్‌గా ఇవ్వడం జరిగింది. ఏదైతే చంద్రబాబునాయుడు గారు .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

రెండు అంశాలు. సస్పెండ్ చేయడానికి మోషన్ వాయిస్ అవుట్ ద్వారా తీసుకున్నారు. మా రిక్వస్ట్ ఏమిటంటే, ట్రాన్స్‌పరెంట్‌గా, చంద్రబాబు నాయుడు గారు ఆయన భావాలు చెప్పారు, లెక్చర్ చెప్పారు. ఈ విధంగా ఎలక్షన్స్ ఉండాలి, ఒక పార్టీలోకి గెలిచిన తరువాత ఆ పార్టీకే ఓటు వెయ్యాలి, కౌన్సిల్‌లో కూడా ఈ విధంగా సిస్టమ్ పెట్టాలని స్పష్టంగా మూవ్ చేసి పంపిద్దాము. ఎట్లా అయితే రాజ్యసభలో ఉందో, రూల్స్ కమిటీ ద్వారా రూల్స్‌లో మార్చుకొని హౌస్‌లో పాస్ చేసి పంపించడం జరుగుతోంది. ట్రాన్స్‌పరెంట్‌గా, ఏదైతే ఓపెన్ బ్యాలెట్ ఉందో, హౌస్ ఆల్‌రెడీ ఆమోదం తెలిపింది కాబట్టి, డివిజన్‌కి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. Please take the division. మీరు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(INTERRUPTIONS)

మిస్టర్ ప్రోటెమ్ స్పీకర్… నో, నో ............ it is very clear ...... రెండువైపుల నుండి హౌస్‌లో వచ్చిందేమిటంటే, మాకు ఏమి అభ్యంతరం లేదు, కొంత ప్రొసీజర్‌లో ల్యాప్స్ జరిగిందనే మాట చెప్పారు తప్ప ఎవరూ అభ్యంతరం చెప్పలేదు.

There are two candidates – one is Sri Nadendla Bhaskara Rao .......

(At that juncture the House was burst into laughter)

ఉ.11.30

I am sorry. Sri Nadendla Manohar and another Sri K.E. Krishna Murthy have filed their nominations. శ్రీ నాదెండ్ల భాస్కర రావు గారి కుమారుడైన Sri Nadendla Manohar garu and Sri K.E. Krishna Murthy garu, వీరిద్దరూ నామినేషన్లు వేశారు.

Now, the House is insisting for Division. Let us go for Division.

The House is divided thus:

| | |
|---|---|
| Sri Nadendla Manohar: | 158 |
| Sri K.E. Krishna Murthy | 90 |
| Neutrals | None |

Sri Nadendla Manohar is declared elected to be the Speaker.

I request Sri Nadendla Manohar to come and occupy the Chair. I also request all the Opposition Leaders to congratulate Sri Nadendla Manohar. (Accordingly, all the Opposition Leaders congratulated Sri Nadendla Manohar.)

(అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానం వహించారు)

## పదవీ స్వీకారం చేసిన గౌ.సభాపతికి అభినందనలు

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, శ్రీ మనోహర్ గారు చిన్నప్పటి నుండి నాకు మిత్రుడు. మేము కలసి చదువుకోవడం జరిగింది. ఇద్దరం కూడా స్పోర్ట్స్ అంటే చాలా ఆసక్తి చూపేవారము. నేను క్రికెట్‌లో, ఆయన టెన్నిస్‌లోఆసక్తి చూపించాము. దేశ స్థాయి ర్యాంకింగ్స్‌లో మనోహర్ గారు ఉండడం గర్వకారణం. చిన్నప్పటి నుండి లీడర్‌షిప్ క్వాలిటీస్‌తో ఉండేవారు. ఒక రాజకీయ కుటుంబం నుండి శ్రీ నాదెండ్ల భాస్కర

రావు గారు కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి కావడం జరిగింది. మళ్లీ పార్లమెంట్ సభ్యులుగా, ఎం.ఎల్.ఏగా ..... మీతో కలిసి చదువుకోవడమే కాక రాజకీయంగా కూడా కలిసి పనిచేయడం జరిగింది. గత రెండు సార్ల నుండి మీరు పార్టీకి చేసిన సేవ వల్ల మీకు టికెట్ రావడం, అత్యధిక మెజారిటీతో గెలవడం జరిగింది. పోయినసారి పూర్తిగా పార్టీ కోసం చర్చలో బాగా ఉత్సాహం చూపించారు.

ఉ.11.40

చాలా కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగి మీరు మొట్టమొదట శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. మీరు రెండోసారి శాసన సభ్యులుగా ఎన్నికైన తరవాత డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ స్పీకర్‌గా మీరు చూపించిన ప్రతిభ, చాకచక్యం, అందరిని కలుపుకొనిపోవాలని ఉన్న మీ తపన కచ్చితంగా ఈ సభకు, సభాధ్యక్ష స్థానానికి గౌరవం తీసుకువస్తారని నాకైతే పూర్తి నమ్మకముంది. శాసన సభ రూల్స్, రెగ్యులేషన్స్, ప్రొసీజర్స్, కన్వెన్షన్స్ గురించి మీకు పూర్తిగా తెలుసు కాబట్టి అవన్నీ తెలిసిన వ్యక్తిగా సభను సక్రమంగా నిర్వహిస్తారనే నమ్మకం నాకు ఉంది. ఇంకా ఈ సభ గౌరవాన్ని పెంచేందుకు మీరు యాక్టివ్ పార్ట్ తీసుకొని సభలోని అన్ని పక్షాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి రాష్ట్రాభివృద్ధి కోసం, పేదల అభివృద్ధి సంక్షేమం కోసం మీరు కచ్చితంగా మాకందరికీ కూడా డైరెక్షన్ ఇచ్చి ఆ విధంగా చర్చల్లో పాల్గొనేందుకు పూర్తి చాకచక్యంగా చేస్తారనే నాకు పూర్తి నమ్మకముంది. ఈ రోజు మీరు స్పీకర్‌గా ఎన్నికైనందుకు నా తరపున, కాంగ్రెస్ పార్టీ సభ్యులందరి తరపున గర్వపడుతున్నాను. సభాధ్యక్షులుగా ఈ సభకు మీరు మంచి పేరు తీసుకొచ్చి రాష్ట్రంలోనే గాక దేశంలోనే ఒక మోడల్ అసెంబ్లీగా తీర్చిదిద్దేందుకు మీరు మీ మార్క్ స్పీకర్‌షిప్‌ను తీసుకొస్తారని నేను కచ్చితంగా ఆశిస్తున్నాను. మీరు చిన్న వయసులోనే స్పీకర్‌గా ఎన్నికైనందుకు నేను మిమ్మల్ని మరో మారు మనస్ఫూర్తిగా అభినందిస్తూ, మీరు సభలోని అన్ని పక్షాలను కలుపుకొని పోతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Thank you. Now, Chandra Babu Naidu garu.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ రోజు మీరు స్పీకర్‌గా ఎంపికైన సందర్భంగా నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో మేం కూడా స్పీకర్ పదవికి మా పార్టీ అభ్యర్థిని పోటీ పెట్టాలని పెట్టాం తప్ప మీ మీద వ్యతిరేకతతో కాదు. I want to go on record. ప్రభుత్వం మీద ఉండే వ్యతిరేకత గురించి చాలా స్పష్టంగా తెలియజేయాలని మేం ముందు చెప్పాం, రికార్డులలో కూడా చెప్పాం. ఆ విధంగా మేం మా పార్టీకి చెందిన సీనియర్ సభ్యులు శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి గారిని పోటీ పెట్టాం. ప్రజాస్వామ్యంలో మనం హుందాగా ప్రవర్తించవలసిన అవసరముంది. అందుకని నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా మా పార్టీ తరపున అభినందిస్తున్నాను. చిన్న వయసులో మీకు స్పీకర్‌గా అవకాశం వచ్చింది. మీరు రెండోసారి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏడెనిమిది సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైనవారు ఈ సభలో చాలా మంది ఉన్నారు. మీ కంటె చాలా మంది సీనియర్ సభ్యులు సభలో ఉన్నారు. మా పార్టీ శాసన సభ్యులు అశోక్ గజపతి రాజుగారు 1978 నుంచి ఒకసారి తప్ప మిగిలిన అన్ని సార్లు శాసన సభకు ఎన్నికైనారు. మీరు ఇంతకు ముందు ప్యానల్ స్పీకర్‌గా పని చేయడంతోబాటు గత రెండు సంవత్సరాలు డెప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. మిమ్మల్ని ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ సభ మీ మీద పూర్తి నమ్మకం పెట్టింది. అదే నమ్మకాన్ని తిరిగి ఈ సభను నడిపించడంలో అధికార పక్షంతోబాటు ప్రతిపక్షాలను సమానంగా చూస్తూ మీరు ఒక రెఫరీగా ఉండాలి. సభలో మేం గేమ్ ఆడుతుంటాం. ప్రభుత్వం చేసే తప్పులపైన మేం ప్రతిపక్షంగా గట్టిగా మాట్లాడతాం.

ఆవేశాలకు పోతాం, కోపాలకు పోతాం, అన్ని విధాలా పోరాటం చేస్తుంటాం. మాకు ఈ విషయాలలో వ్యక్తిగత కక్షలు ఉండవు. ప్రజా సమస్యల పైన రాజీలేని పోరాటం చేస్తుంటాం, సిద్ధాంతపరంగా పోరాడతాం. మీరు మాత్రం రెఫరీగా ఉన్నప్పుడు ఎక్కువ సమయం అపోజిషన్ పార్టీలకు ఇవ్వాలి. తద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి శాసన సభ ఒక వేదిక కావాలనేది మా ఉద్దేశం. కాబట్టి మీరు ఆ విధంగా చేయాలని మేం మిమ్మల్ని కోరుతున్నాం. ఇదే శాసన సభలో చాలా మందిని సభాధ్యక్షులుగా చూశాం. నారాయణరావు గారు ఎన్.టి.రామారావు గారి లాంటి నాయకుడికి కూడా గట్టిగా చెప్పి సభను హుందాగా నడిపిన సందర్భాలు చూశాం. అదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా కాలంలో రామచంద్రా రెడ్డి గారు, శ్రీపాదరావు గారు సభను చాలా హుందాగా నడిపేవారు. అల్టిమేట్‌గా ఎంత సమయం బయట గడిపామనేది కాదు. ఎంత సమయం అసెంబ్లీ నడిపారనేది చాలా ముఖ్యం. అసెంబ్లీలో మోస్ట్ ఆఫ్ ది టైం అడ్జర్న్ చేయడం, బయట ఉండడం, మరలా సభను ప్రారంభించిన తరవాత కూడా తిరిగి సభను వాయిదా వేసుకొనే పరిస్థితి వస్తున్నది. అలా కాకుండా ఈ సభా సమయం అంతా కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాలి. సభ్యులందరూ సభలో చెప్పాలనుకున్నది చెప్పనివ్వండి, ప్రభుత్వం చెప్పాలనుకున్నది కూడా చెప్పమనండి. చివరకు నిర్ణయించాల్సింది ప్రజలు. ఆ విధంగా మీరు సభను హుందాగా నడపాలని కోరుకుంటున్నాను. తెలుగుదేశం పార్టీ తరఫున మీకు మరొకసారి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

శ్రీ కె.చిరంజీవి (తిరుపతి): అధ్యక్షా, చాలా సంతోషం. ఈ రోజు మీరు స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా ప్రజారాజ్యం పార్టీ తరఫున యావన్మంది గౌరవ సభ్యుల తరఫున మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చారు. మీ నాన్న గారు నాదెండ్ల భాస్కరరావు గారు ఎన్నో ఉన్నత పదవులు, కీలకమైన బాధ్యతలు నిర్వహించారు. అలాంటివారి కుమారుడిగా మీరు ఉన్నత విద్యను అభ్యసించి ఇతర రంగాలవైపు దృష్టి మరల్చకుండా ప్రజలకు సేవ చేయాలనే స్ఫూర్తితో రాజకీయాలలోకి వచ్చారు. తెనాలి నియోజకవర్గం నుంచి రెండు సార్లు మీరు శాసన సభ్యులుగా ఎన్నికైనారు. అతి చిన్న వయసులో మీరు స్పీకర్ పదవిని అందిపుచ్చుకోవడం నిజంగా చాలా అరుదైన సందర్భం. ఇందాక ప్రధాన ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా ఎంతో మంది ఉద్దండులు ఉన్నా సరే ఇక్కడ కావలసినది వయసు కాదు, అనుభవం, సమర్థత, సామర్థ్యం. దానికి వయసుతో నిమిత్తం లేదని మీరు నిరూపించారు. నిజంగా గత రెండు సంవత్సరాలుగా మీరు ఉప సభాపతిగా మీ తీరుతెన్నులు, సామర్థ్యం, పనితనం చూశాం. ఇటీవలి బడ్జెట్ సమావేశాలు చాలా క్లిష్ట పరిస్థితుల్లో జరిగినా ఎంతో సమర్థవంతంగా మీరు సభను నడిపించారు. అందులో క్రిటిసిజం ఏమంటే మీరు ఎక్కువ సార్లు సభను వాయిదా వేశారని, కానీ మీరు వేయకపోతే సభలో ఇంకా రసాభాస జరిగేది. ఇంకా ప్రజల్లో మనల్ని కించపరిచేదిగా, మనల్ని తక్కువ చేయడం జరిగేది. కానీ మీరు చాలా సమర్థవంతంగా చేశారు. స్పీకర్‌గా ఎవరిని నియమించాలని అనుకున్నప్పుడు నాదెండ్ల మనోహర్ కాక ఇంకెవరు అన్న భావం వచ్చింది. అది మీరు సంపాదించుకున్న క్రెడిట్. అందుకు మిమ్మల్ని నేను అభినందిస్తున్నాను. మీకున్నటువంటి కంపోజ్డ్ నేచర్, సామరస్యంగా ఉండడం, సమయస్ఫూర్తిగా ఉండడం, అందులోనూ చిన్న వయసులో అబ్బడం పూర్వ జన్మ సుకృతం. స్పీకర్ పదవికి మీరు అవన్నీ వినియోగించడం, ఆ రకమైన సామర్థ్యంతో ముందు వెళ్లడం చూస్తే కచ్చితంగా ప్రజా సమస్యలు రెస్ట్ ఆఫ్ పీరియడ్‌లో సానుకూలంగా పరిష్కారానికి నోచుకుంటాయని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. మీరు స్వపక్షమూ, ప్రతిపక్షమూ, మిత్రపక్షమూ అని చూడకుండా ప్రజా పక్షంగా ఉండాలని నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా మీరు మీ వంతు కృషి చేయాలని, అందుకోసం సభలో బ్యాలెన్స్ చేయాలని, మీ సమర్థతను

చూపించాలని మిమ్మల్ని మరోసారి కోరుతున్నాను. నాకొక చిన్న కోరిక ఉంది. ఎపుడూ చిరునవ్వుతో ఉండే మీ ముఖంలో ఒకసారి కోసం వస్తే ఎలా ఉంటుందో చూడాలని ఉంది. దయచేసి నా కోరిక తీరని కోరికగా ఉండాలి.

(సభలో నవ్వులు)

ఆ కోరికను తీర్చడానికి మాత్రం ప్రయత్నం చేయకండని కోరుతూ, మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఆ సందర్భం రాకూడదని నేను ఆశిస్తున్నాను.

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri, Charminar Constituency): جناب اسپیکر صاحب! آندھراپردیش قانون ساز اسمبلی کے اسپیکر کی حیثیت سے آپ کے انتخاب پر میں مبارک باد پیش کرتا ہوں کیونکہ آندھرا پردیش اسمبلی کے اسپیکر کا یہ عہدہ ایک باوقار عہدہ ہے اور آپ پر انتہائی ذمہ داری عائد ہوتی ہے کہ آپ اس جلیل القدر عہدہ پر حسنِ خوبی اپنے فرائض کو انجام دیں۔ چونکہ آپ کے لئے کوئی نئی بات نہیں ہے، 2004ء کے بعد سے ہم دیکھ رہے ہیں کہ پیانل اسپیکر میں بھی آپ تھے، اور اس کے بعد ہم ڈپٹی اسپیکر کی حیثیت سے بھی آپ کو دیکھ چکے، یقیناً ہم مانتے ہیں کہ آپ کے اندر وہ صلاحیتیں ہیں، وہ خوبیاں ہیں جن کے ذریعہ آپ ہاؤز کو کنٹرول کر سکتے ہیں، اور ہاؤز میں تمام جماعتوں کے ساتھ آپ انصاف کر سکتے ہیں۔ میں یہ کہنا چاہتا ہوں کہ یقیناً ایک سیاسی گھرانے سے آپ کا تعلق ہے اور آپ کو اس میں کافی تجربہ ہے۔ جہاں بے شمار جماعتیں، ان کے امیدوار اور عوامی منتخب نمائندے یہاں پر موجود ہیں، تو وہیں پر مجلس اتحادالمسلمین بھی یہ چاہتی ہے کہ مسلمانوں کے جو مسائل ہیں، ان کے لئے بھی آپ ہم کو سب کے ساتھ تھوڑا وقت دیں۔ ہم امید کرتے ہیں کہ آپ کا انتخاب اسمبلی کی باقی میعاد میں ایک نئی تاریخ بنائے گا اور آپ ہاؤز کو نہایت حسنِ خوبی کے ساتھ چلاتے ہوئے اپنی ایک تاریخ بنائیں گے جس میں آپ کا ہی نہیں بلکہ آندھراپردیش اسمبلی کا بھی نام ہوگا۔ میں مجلس اتحادالمسلمین کی جانب سے آپ کو مبارکباد پیش کرتا ہوں، شکریہ۔

جناب ڈپٹی اسپیکر (Mr.Deputy Speaker): بہت بہت شکریہ۔

ఉ.11.50

శ్రీ గుండా మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, మీరు ఈ రోజు శాసన సభకు నిండుతనాన్ని కలిగించే స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా సిపిఐ పార్టీ పక్షాన మీకు ముందుగా హృదయపూర్వకమైన అభినందనలు తెలియచేస్తున్నాను. నేను మనవి చేసేదేమంటే స్పీకర్ పదవి వివాదానికి దారితీసే విధంగా ఉండకూడదు. స్పీకర్ పదవి అనేది ఈ శాసన సభలో అందర్నీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విధంగా హుందాగా ఉండవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, మీరే స్పీకర్ అవుతారని, అయ్యే లక్షణాలున్నాయని ఇక్కడ శాసన సభలో ఉండే మొత్తం సభ్యులకు తెలుసు. ఇది తెలియని రహస్యం కాదు. అందరికీ తెలిసిన రహస్యమే. కానీ ప్రధానంగా ఇటువంటి ఉన్నతమైన స్పీకర్ పదవిని ఎంపిక చేసే సందర్భంలో అధికార పక్షం అవలంభించిన విధానం సరిగా లేదు. అది సరియైన పద్ధతి కాదు. మేము మీ ఎన్నిక విషయం గురించి పేపర్‌లో చదవాలా అధ్యక్షా? మీరంటే మాకు

ఇష్టమే. కానీ మేము పేపర్‌లో చూసి తెలుసుకోవాలా? అధికార పక్షమున్నప్పుడు ప్రధాన ప్రతిపక్షాన్ని, ప్రతిపక్ష పార్టీలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన బాధ్యత లేదా? అలాంటి బాధ్యత అధికార పక్షం నిర్వహించనందు వల్లనే మేము నిరసనగా ఇవాళ ఓటింగ్‌లో పాల్గొనలేక పోయాము కానీ మీకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియచేసే విషయంలో మాకు చాలా సంతోషం కలిగింది. అధ్యక్షా, మీకు తెలుసు. ఇవాళ పార్లమెంటులో ఈ ఇంటి మీద కాకి ఆ ఇంటి మీద వాలదు, ఆ ఇంటి మీద కాకి ఈ ఇంటి మీద వాలదు అనేటటువంటి రాజకీయాలు కేంద్రంలో నడుస్తున్నాయి. అక్కడ ఏమైంది? స్పీకర్ పదవి అధికార పక్షం తీసుకుని డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకిచ్చి వాళ్లు హుందాతనాన్ని నిరూపించుకున్నారు. అలాంటి ప్రయత్నాలేమన్నా చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద లేదా అని అడుగుతున్నాను. ఇవాళ పోటీ పెట్టారనేది తప్ప మీ మీద ఎవరికీ వ్యతిరేకత లేదు. అందువలన వివాదానికి పోవలసిన అవసరం లేదు. మీ మీద మాకు గౌరవం ఉన్నది.

ఈ శాసన సభను మీరు డిప్యూటీ స్పీకర్‌గా ఉండగానే ఎంతో హుందాగా నిర్వహించారు. ఇప్పుడు స్పీకర్ అయిన తరువాత మరింత వన్నె తెస్తారనే నమ్మకముంది. నేను మనవి చేసేదేమంటే అధికార పక్షమెప్పుడూ అధికారాన్ని చలాయించేదే, ప్రతిపక్షాలు ఎప్పుడూ ప్రజల సమస్యలు సభ దృష్టికి తీసుకు రావడం జరుగుతుంది. మీరు ప్రతిపక్షాలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చి సభను హుందాతనంగా నిర్వహించాలని కోరుతూ మీకు మరొకసారి అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, మీరు ఈ శాసన సభకు స్పీకర్‌గా ఎన్నికైనందుకు ముందుగా భారతీయ జనతా పార్టీ తరఫున మీకు హృదయపూర్వకమైన అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. స్పీకర్ పదవుల ఎంపిక ఏకగ్రీవంగా జరగాలనేది నా అభిప్రాయం. రాజకీయాలకు అతీతంగా మీరు ఉండాలంటే అన్ని రాజకీయ పార్టీలు మీకు గౌరవమిచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకోవాలనేది మా అభిప్రాయం. కానీ ఈ రోజు ఎన్నిక జరగడం దురదృష్టకరం. అధ్యక్షా, గతంలో మీరు ప్యానెల్ స్పీకర్‌గా ఉన్నప్పుడు గానీ, గత సెషన్‌లో డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు గానీ మీరు ఏ రకంగా వ్యవహరించారో మా అందరికీ తెలుసు. మీకు మంచి అనుభవం వచ్చింది. స్పీకర్ పదవి కత్తిమీద సాము లాంటిది. ఈ రోజు ప్రధాన ప్రతిపక్ష పార్టీ గానీ, మేము గానీ, పాలక పార్టీ గానీ అందరం ఈ శాసన సభలోకి వచ్చిన తరువాత మేము మాట్లాడాలనే ఆలోచన మాకుంటుంది. సమస్యలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాలని ఉంటుంది. కాబట్టి మీరు చాకచక్యంగా ప్రజల పక్షాన నిలబడవలసిన బాధ్యత మీ మీద ఉంది. ప్రజా సమస్యలు ప్రతిబింబించే విధంగా మీరు ప్రయత్నం చేయాలి. అదే విధంగా గత కొన్ని రోజులుగా శాసన సభకు ప్రజల దృష్టిలో గౌరవం తగ్గే ప్రయత్నం జరుగుతున్నది. దాన్ని మీరు పెంచే ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. శాసన సభ గౌరవాన్ని పెంచడం కోసం మేమందరం మీకు సహకరిస్తాము. కాబట్టి మీరు కొన్ని విషయాల్లో కఠినంగా వ్యవహరిస్తూ ఈ శాసన సభా గౌరవాన్ని పెంచవలసిన అవసరం ఉంది. మార్షల్స్ లేనటువంటి శాసన సభగా ఈ శాసన సభను మీరు తీర్చిదిద్దాలి.

వెల్‌లోకి ఎవరు వచ్చినా కూడా పాలక పార్టీ గానీ, ప్రతిపక్ష పార్టీ గానీ మేము ఎవరు వచ్చినా ఎవరైతే సస్పెండ్ కావడానికి సిద్ధంగా ఉన్నారో వాళ్లే వెల్‌లోకి రావాలి. లేదంటే వెల్‌లోకి వచ్చి శాసన సభా సమయాన్ని వృథా చేస్తున్న పరిస్థితుల్లో మీరు కఠినంగా వ్యవహరించాలి. శాసన సభలో వెల్‌లోకి వచ్చే అధికారం, హక్కు శాసన సభ్యులకు ఉంటుంది. సస్పెండ్ కావడానికి సిద్ధంగా ఉన్న వాళ్లే వెల్‌లోకి రావాలి. ఆ రకంగా మీరు వ్యవహారం చేయవలసిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను.

అయ్యదేవర కాళేశ్వరరావు నుంచి మీ వరకు అనేక మంది మహామహులు స్పీకర్‌గా ఉన్న ఈ శాసన సభ గౌరవం పెంచే విధంగా మీరు ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. మీరు గతంలో వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ సంరక్షణ కమిటీ అధ్యక్షులుగా బాగా పనిచేశారు. ..... స్పీకర్ లేనప్పుడు మీరు డిప్యూటీ స్పీకర్‌గా, శాసన సభలో అనేకమైన సంస్కరణలు తీసుకు వచ్చారు. మీరు తీసుకు వచ్చిన సంస్కరణలకు నేను మా అందరి తరఫున మనస్ఫూర్తిగా మిమ్మల్ని అభినందిస్తున్నాను. మరిన్ని సంస్కరణలు ఈ శాసన సభలో తేవలసిన అవసరముంది. మీరు స్పీకర్‌గా ఈ సంస్కరణలను మరింత వేగవంతం చేయాలి. శాసన సభలో సభ్యులు మాట్లాడిన ప్రొసీడింగ్స్‌ను డిజిటలైజ్ చేసి కంప్యూటర్‌లో పెట్టడం జరుగుతోంది. ఈ రకంగా మీకున్న పరిధిలో ఈ శాసన సభను పూర్తిగా ప్రజలకు, శాసన సభ్యులకు ఉపయోగపడే విధంగా ఈ శానన సభను తీర్చిదిద్దాలని, మీరు స్పీకర్‌గా ఉన్న టైములో ఈ శాసన సభకు పేరు, ప్రఖ్యాతులు తెచ్చే విధంగా మీరు ప్రయత్నం చేయాలని కోరుకుంటూ మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తునా సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, మీరు స్పీకర్‌గా ఎన్నికైనందుకు మా సిపిఎమ్ పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. మొన్న బడ్జెట్ సెషన్ మొత్తం మీరు డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ప్యానెల్ స్పీకర్ లేకుండానే గంటలు, గంటలు నిర్వహించారు. ఒకసారి దాదాపు ఆరేడు గంటలు కుర్చీలో కూర్చుని లేవకుండా నడిపించారు. అందువల్లనే మీరు స్పీకర్‌గా ఎన్నిక కావడానికి మీకు అవకాశం కల్పించడం జరిగింది. సబ్జెక్ట్ డీవియేట్ కాకుండా సమస్యల మీద మాట్లాడుతున్నప్పుడు మీరు నవ్వుతూనే ఉండాలి. సబ్జెక్ట్ డీవియేట్ అయ్యి ప్రమాణాలు తప్పి మాట్లాడుతున్నప్పుడు మాత్రమే మీరు కోపంగా ఉండండి. కానీ సబ్జెక్ట్ డీవియేట్ కాకుండా సమస్యల మీద మాట్లాడేటప్పుడు కూడా మీరు కోపంగా ఉంటే కొంత నష్టం జరుగుతుంది.

సార్, శాసన సభ్యుల హక్కులను కాపాడ వలసిన బాధ్యత తమరిపైన ఉంది. నియోజక వర్గ స్థాయిలో గానీ, లేదా జిల్లా స్థాయిలో గానీ, రాష్ట్ర స్థాయిలో గానీ శాసన సభ్యుల హక్కులను కొంత మంది గుర్తించడం లేదు. ప్రొటోకాల్ కూడా పాటించడం లేదు. చాలా మంది అవమానాలకు కూడా గురి కావలసిన పరిస్థితి వస్తున్నది. ఆ విషయం తమరి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు వెంటనే మీరు చర్య తీసుకునే విధంగా హక్కులను కాపాడే పద్ధతుల్లో మీరు ఆ రకమైన బాధ్యత తీసుకోవాలి. అదే విధంగా మీకున్న అధికారాలను ఉపయోగించి ప్రతిపక్ష సభ్యులు పదే పదే అడిగినప్పుడు ప్రభుత్వం నుంచి సమాధానమన్నా చెప్పించండి.

మ.12.00

సమాధానం చెప్పించడం సాధ్యం కాకపోతే మీకున్న అధికారాలను ఉపయోగించి మీరు చర్యలు తీసుకొని సభను నడిపించాలి. కానీ ప్రతిపక్ష సభ్యులు అడుగుతుంటారు, సమాధానం రాదు, గొడవ జరుగుతుంటుంది. సభను వాయిదా వేస్తుంటారు. వాయిదా వేయడమనేది పరిష్కారం కాకుండా సమాధానమన్నా చెప్పించండి, ఒకవేళ ప్రభుత్వం నుంచి సమాధానం చెప్పించడం సాధ్యం కాకపోతే మీకున్న అధికారాలనుపయోగించి వాళ్ల మీద చర్య తీసుకుని, ఉన్నవాళ్లతో నడిపించండి. అంతే తప్ప అదీ ఇదీ కాకుండా సభను చీటికీ మాటికీ వాయిదా వేయడం వలన సమయం వృథా అవుతుంది. ప్రజలు కూడా దాన్ని ఏ మాత్రం

స్వీకరించరు. సమయం వృథా కాకుండా తమరు బిఎసి సమావేశానికి ప్రత్యేకంగా పిలుస్తున్నారు కాబట్టి ఎప్పటికప్పుడు బిఎసిలో తీసుకున్న నిర్ణయాలు అమలు జరిగేలా చూడాలి.

సభ జరగకుండా స్తంభించినప్పుడు మరలా బిఎసి సమావేశం ఏర్పాటు చేసి ఫ్లోర్ లీడర్స్‌తో సంప్రదించి సభ ఎక్కువగా నడవడం వల్ల, సమస్యలపైన ఎక్కువగా చర్చించడం వల్ల సభకు గౌరవం పెరుగుతుంది, తమరికి గౌరవం పెరుగుతుంది. రాష్ట్ర ప్రజలు కూడా అభినందించడం జరుగుతుంది. మీ ఆలోచన, తపన మేము చూస్తున్నాం, సభ బాగా నడపాలనే ఆలోచనతో మీరున్నారు. మేమందరం కూడా చిన్న వాళ్లమైనా, పెద్దవాళ్లమైనా అందరం పూర్తిగా సహకరిస్తాం. అదే విధంగా ఈ సభ నడుస్తున్న సమయంలో కూడా కమిటీ సమావేశాలు రెగ్యులర్‌గా నడుస్తున్నాయా, లేదా చూడాలి. ఏ ఉద్దేశ్యంతో కమిటీలు ఏర్పాటు చేశారో ఆ స్టాండింగ్ కమిటీలన్నీ నడుస్తున్నాయా, లేదా అనే విషయం కూడా మీరు పర్యూ్య చేయాలి. అవసరమైతే నెలకు ఒకసారి మీరు ఆయా కమిటీల ఛైర్మన్లతో రెవ్యూ్య తీసుకోవలసిన అవసరం ఉంది.

ఈ 5 సంవత్సరాల సమయంలో సభను నడిపించడమనేది మామూలు విషయం కాదు. ప్రభుత్వాన్ని నడిపించాలన్నా, సభను నడిపించాలన్నా కత్తిమీద సాము చేసినట్లే. ఎందుకంటే రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ అనిశ్చిత పరిస్థితి వల్ల రాష్ట్రంలో ప్రజల్లో డివిజన్స్ రావడం గానీ, ప్రధానమైన పార్టీల్లో డివిజన్స్ రావడం గానీ ఇటువంటి సమస్యలున్నాయి. అందుకనే సభలో అనేక రకాల సమస్యలు వస్తాయి. ఈ పరిస్థితుల్లో సభను నడిపించడమనేది మామూలు విషయం కాదు. మిగతా సమయాల్లో వేరు, ఇప్పుడు వేరు. మీకు చాలా ఓపిక ఉన్నది. యువకులు కాబట్టి మీరు చొరవ ఉన్నవారు కాబట్టి మీరు సమర్థవంతంగా అన్నింటినీ అధిగమించి సభను గౌరవంగా, సమర్ధవంతంగా నడిపిస్తూ సభా గౌరవాన్ని పెంచే విధంగా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు చర్చకు వచ్చే విధంగా అవకాశం కల్పిస్తూ నడిపించాలని, ఆ విధంగా నడిపిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఈ పదమూడవ శాసన సభకు మీరు సభాపతిగా ఎన్నికైన సందర్భంగా లోక్‌సత్తాపార్టీ తరఫున మీకు మనసారా అభినందనలు తెలియచేసుకుంటున్నాను. రాజకీయంలో చట్ట సభల్లో ఉన్న వారిలో కూడా విద్య, విజ్ఞత, వినయం, సంయమనం ఈ నాలుగు కలిసి ఉండటం చాలా అరుదు. ఈ నాలుగు కలిసిన అపూర్వమైన వ్యక్తుల్లో ఖచ్చితంగా మీరొకరు. నేను గుండె లోతుల్లో నుంచి చెబుతున్నాను. చాలా సంక్లిష్టమైన సమయంలో మీరు ఉప సభాపతిగా గత ఆరేడు మాసాలుగా మీ స్థానంలో ఉన్న కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత సభాపతిగా చాలా హుందాగా నిష్పాక్షికంగా, ఎంతో సంయమనంతో మీరు వ్యవహరించారు. ఈ సభలో ఉన్న అందరికీ తెలుసు. పెద్దలు చెప్పినట్లుగా చాలా కష్టమైన సమయంలో సంక్షోభ భరిత వాతావరణంలో చిరునవ్వు చెదరకుండా పక్షపాతాలకు లోను గాకుండా ఈ సభా గౌరవాన్ని, ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం కోసం అహర్నిశలు మీరు శ్రమించారు. ఈ రోజు పార్టీలు రాజకీయ కారణంగా పోటీని సాంప్రదాయంగా పెట్టినా వాస్తవానికి మీరు సభాపతిగా అవ్వాలని, అవుతారని ఈ సభలో అందరూ కోరుకున్నారు. అదే ఈ రోజు నెరవేరింది.

అధ్యక్షా, ఈ ఎంపిక ఏకగ్రీవంగా జరిగి ఉంటే మేమంతా చాలా సంతోషించే వాళ్లం. ఒక సాంప్రదాయాన్ని మన చట్ట సభలో నెలకొల్పాలి. మనం బ్రిటీష్ సాంప్రదాయాన్ని పుణికిపుచ్చుకున్నాం. అక్కడ సభాపతి ఎన్నిక ఏకగ్రీవంగా జరపడం, ఒకసారి ఎన్నికైన తరువాత ఆ సభపతి పదవీ విరణమ చేసే వరకూ సభాపతిగా

కొనసాగటం, మూడవది ఆయన/ఆమె పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తే వారికి ప్రత్యర్థులు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఈ మూడు అద్భుత సాంప్రదాయాల్ని వాళ్లు చాలా కాలంగా కొనసాగిస్తున్నారు. మనం కూడా కాల క్రమేణా ఆ మార్గానికి వెళ్లి సభాపతిని రాజకీయాలకు, పక్షపాతాలకు అతీతంగా సభకు, ప్రజాస్వామ్యానికి ప్రతినిధిగా గుర్తించే పరిస్థితి త్వరలో వస్తుందని ఆశిస్తున్నాను.

అధ్యక్షా, ఈ సభలో కుడి ప్రక్కన కూర్చున్నా, ఎడమ ప్రక్కన కూర్చున్నా అందరి లక్ష్యాలు ఒక్కటే అని నేను నమ్ముతున్నాను. కాకపోతే సిద్ధాంతాలు వేరు కావచ్చు, పద్ధతులు వేరు కావచ్చు. కానీ కొన్ని సందర్భాల్లో లక్ష్యాలు ఒక్కటే అనే విషయం మరచిపోయి రాజకీయ వైరుధ్యాలు ఈ సభ ఔన్నత్యాన్ని కబళిస్తున్నాయి. రాజ్యాంగం, మన రాష్ట్ర ప్రయోజనాలు, మన దేశ ప్రయోజనాలు ఇవి మాత్రమే మనకు ప్రమాణాలు కావాలి. మన పార్లమెంటరీ వ్యవస్థలో ప్రభుత్వాన్ని ఈ సభ శాసిస్తుంది. ఎందుకుంటే ఈ సభ నుంచి కేవలం ఈ సభ అనుమతితో సభలో మెజారిటీ మద్దతుతో వచ్చేదే ప్రభుత్వం కాబట్టి ఆ ప్రభుత్వానికి ఈ సభ మాతృ సంస్థ. ఈ సభకు పూర్తిగా జవాబుదారీగా ఉండాలి. ప్రభుత్వాన్ని జవాబుదారీ చేయడంలో పార్టీలు లేవు. ఈ సభ మొత్తం సంఘటితంగా ప్రభుత్వాన్ని దారికి తీసుకు రావాలి. మంచి చేస్తే అభినందించాలి. తప్పు చేస్తే ఎత్తి చూపాలి. ఒక మార్గాన్ని ఈ రాష్ట్రానికి, ప్రజలకు చూపెట్టాలి.

అధ్యక్షా, సభాపతిగా మిగిలిన మూడు సంవత్సరాల కాలంలో, మీ ఆధ్వర్యంలో ఈ సభ ఔన్నత్యం ఇనుమడిస్తుందనే విశ్వాసం నాకు పూర్తిగా ఉంది. ఇప్పటిదాకా కొన్ని పెడ ధోరణులు చోటు చేసుకున్న మాట కూడా వాస్తవం. వాటి నుంచి తొందరలో బయట పడతామనే నమ్మకం కూడా నాకుంది. అయితే సభా నిర్వహణ గురించి చాలా మంది పెద్దలు చెప్పారు. కానీ మీ చేతుల్లో కొద్ది మాత్రమే ఉన్నది కానీ మా చేతుల్లోనే ఎక్కువ ఉంది. మేమంతా నడవనీయకపోతే మీరు సభను సజావుగా ఎలా నడపగలరు? అందుచేత సభను నిర్వహించడం మనందరి బాధ్యతని పార్టీలు, నాయకులు గుర్తించిన నాడు ఈ సభ సరిగ్గా ఉంటుంది. అందుకు తగిన అవకాశాల్ని మనమంతా అంది పుచ్చుకుంటామని ఆశిస్తున్నాను. చట్ట సభల మీద విశ్వాసం పోయినట్లైతే ఈ సభలో చర్చలు జరగవు. సామరస్య వాతావరణంలో విభేదాలు ఉన్నా కూడా బలమైన వాదాన్ని వినిపించవు, ఈ సభ కేవలం నామమాత్రమే, వాళ్ల జీత భత్యాలు, వాళ్ల పైరవీల కోసమే అన్న భావం వీధుల్లో ఉంటే ప్రజాస్వామ్యం పలచబడుతుంది. ఈ వేళ దేశవ్యాప్తంగా సత్యాగ్రహాలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద చట్టాలు, రాజ్యాంగ సవరణలు జరగాలని రోడ్ల మీద నిర్ణయాలు జరుగుతున్నాయి. దానికి వారిని నిందిస్తే ప్రయోజనం లేదు. దానికి కారణం పూర్తిగా చట్ట సభల్లో మనం విఫలమవుతున్నామన్న భావన. జాతీయ స్థాయిలో కావచ్చు, రాష్ట్రాల్లో కావచ్చు. కాబట్టి మీ ద్వారా పెద్దలందరికీ నేను విజ్ఞప్తి చేసేది, ఈ సభలో మనల్ని మనం గౌరవించుకోకపోతే, ఎన్నికల ప్రక్రియను, ప్రజాస్వామ్యాన్ని మనం గౌరవించుకోకపోతే, ఈ సభల వల్ల సత్ఫలితాలు వస్తాయన్న విశ్వాసాన్ని మనం కలిగించకపోతే ఇప్పటికే చాలా మేరకు ఈ చట్ట సభల్నుంచి రావలసిన చొరవ బయటకు వెళ్లిపోతున్నది. రోడ్ల మీద నిర్ణయాలు జరుగుతున్నాయి. అందుకనే మంత్రులు కూడా బార్లు తీరి సభల్లో లేని వాళ్లకు విమానాశ్రయాల్లో స్వాగతాలు ఇవ్వవలసి వస్తున్నది. అందుచేత ఈ ప్రజాస్వామ్యం ఔన్నత్యాన్ని కాపాడటమనేది పార్టీల కతీతంగా మనందరిలో ఉంది. ఈ రాజ్యాం గ విలువల్ని కాపాడటం మనందరి బాధ్యత. లేకపోతే రాజ్యాంగేతరమైన పాలన వస్తే దేశం నాశనమవుతుంది. ఈ రాష్ట్రంలో ఈ చట్ట సభ మీ నాయకత్వం క్రింద మంచి ప్రమాణాలను నెలకొల్పి ఈ రాష్ట్రంలో, దేశంలో ఉన్నటువంటి పెడ ధోరణులను అరికడుతుందని ఆశిస్తూ మరొకసారి మీకు మనఃపూర్వకమైన అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి): సార్, తమరు స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ పక్షం నుంచి మీకు అభినందనలు తెలియచేస్తున్నాను. చాలా సంతోషం. ఇంతకు ముందు తమరు డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నారు, ఇప్పుడు స్పీకర్ అయ్యారు. డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడంటే కొంచెం ఎవరేమనుకుంటారో అనే అభిప్రాయం ఉండటానికి అవకాశం ఉంది. ఇప్పుడు మీరు స్పీకర్ అయ్యారు కాబట్టి ఇండిపెండెంట్‌గా యాక్ట్ చేసే అవకాశం మీకు వచ్చింది. కాబట్టి స్పీకర్‌గా ఎవరు ఇండిపెండెంట్‌గా యాక్ట్ చేశారో వాళ్ల గురించే జనం గానీ, నాయకులు గానీ ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటారు. ప్రభుత్వం ఉంది కాబట్టి ప్రభుత్వానికే మాట్లాడటానికి అవకాశం ఇచ్చే పద్ధతి చేస్తే అది సరియైన పద్ధతి కాదు. ఉదాహరణకు నారాయణరావు గారు స్పీకర్‌గా ఉన్నారు. నారాయణరావు గారు స్పీకర్‌గా ఉన్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్న సమయంలో. ఆ సమయంలో కూడా ప్రతిపక్ష పార్టీకే ఎక్కువ అవకాశాలు ఇచ్చిన సందర్భాలున్నాయి.

12.10

శ్రీపాదరావుగారు స్పీకర్‌గా ఉన్నప్పుడు వీలైనంతవరకు ప్రతిపక్ష పార్టీలకు అవకాశమివ్వడాన్ని మనం చూశాం. రామచంద్రారెడ్డి గారు కూడా ఇండిపెండెంట్‌గా యాక్ట్ చేసిన సందర్భాలున్నాయి. నేను చెప్పేదేమంటే మీరు యువకులు, చిన్న వయస్సులో పెద్ద పదవొచ్చింది. పార్టీలక తీతంగా ఉండాల్సిన అవసరముంది. కాబట్టి, మీ మీద ఉన్న ఆ కండువను కూడా తీసేయాలని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే.. సింబాలిక్‌గా ఉండకూడదు. ఒక పార్టీకి..

(అంతరాయం)

వారికిష్టముంటే తీసేయొచ్చు లేకపోతే లేదు. మా అభిప్రాయాన్ని మేము చెబుతున్నాము. ఇక్కడ సమస్య ఏమంటే.. ఇక్కడ ఉన్న సభ్యులందరికీ ఆమోదయోగ్యంగా, పార్టీలకతీతంగా స్పీకర్ ఉన్నారనే పేరు తమరికి రావాలని నేను కోరుకుంటున్నాను. కాబట్టి మీరు పార్టీలకు అతీతంగా ఉండడమే కాదు, ప్రభుత్వాన్ని ఎండగట్టగలిగి, ప్రజల యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎవరు తీసుకురాగలరో వారికి అవకాశమివ్వాలి. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను శాసనసభ దృష్టికి తీసుకురాగలిగింది ప్రతిపక్ష పార్టీలు. అటువంటి ప్రతిపక్ష పార్టీలకు ముఖ్యంగా ...

(అంతరాయం)

ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి, దాని గురించి నేను మాట్లాడటం లేదు. నేను చెప్పేదేమంటే, బడుగు బలహీన వర్గాల సమస్యలు, పేదల సమస్యలు, ఈ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టతలపెట్టిన అనేక రకాలైన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు దెబ్బతిన్నప్పుడు, ప్రజలకు అందనప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీల పైన ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించేందుకు ఇదొక చక్కటి వేదిక కాబట్టి, దయచేసి మీరు ఆ విధంగా పని చేస్తారని నేను

ఆశిస్తూ, ఏది ఏమైనా మీరు మా అందరికీ కూడా మాట్లాడే అవకాశం కల్పించి రాబోయే కాలంలో ప్రజల దృష్టిలో గానీ, నాయకుల దృష్టిలో గానీ మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా కోరుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు, భవనాల శాఖ మంత్రి)ః అధ్యక్షా, ఈ రోజు మీరు స్పీకర్‌గా మంచి మెజార్టీతో ఎన్నిక కాబడటం మా అందరికీ ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంగా హృదయపూర్వకమైన శుభాకాంక్షలను మీకు తెలియజేస్తున్నాను. మీరు ఈ స్థానాన్ని డెప్యూటీ స్పీకర్‌గా కొంత కాలం నిర్వహించారు. మీ పని తీరు గురించి సభ్యులందరికీ కూడా అవగాహనుంది. శాసనసభా స్పీకర్‌గా మీ ఎంపిక విషయంలో సహజంగానే సరైన ఎంపిక జరిగిందని మేము చెప్పడం కంటే.. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి మంచి నిర్ణయం చేసింది, అభ్యర్థిగా తమరిని ఎంపిక చేయాలనే నిర్ణయం తీసుకున్నదన్న తరువాత, ఈ కొద్ది గంటల్లో వేరు వేరు సందర్భాలలో నన్ను కలిసిన పౌరులు.. నిన్న సాయంత్రం శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారి పార్కుకు వాకింగ్‌కి వెళ్లినప్పుడు, అలాగే మా ఇంటికి వచ్చి నన్ను కలిసిన విజిటర్లలో చాలా మంది మంచి నిర్ణయం తీసుకున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

దానికి కారణం, గడచిన కొంత కాలంగా డెప్యూటీ స్పీకర్‌గా మీరు సభను నిర్వహించిన తీరు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పౌరులకు ఒక మంచి అభిప్రాయం నెలకొని ఉందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకొని తమరిని ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీని పౌరులంతా అభినందిస్తున్నారు. దానిని ప్రతిభింబించే విధంగా ఈరోజు శాసన సభ్యులు కూడా పెద్ద ఎత్తున మిమ్మల్ని ఎన్నుకున్నారు. ఈ బాధ్యతలను మీరు స్వీకరించారు. ఇప్పుడు మీరు స్పీకర్ కావడం గానీ, ఇంతకు ముందు మీరు డెప్యూటీ స్పీకర్‌గా మీరు పని చేసినప్పుడు విజయవంతం కావడానికి గానీ, ఒక నేపథ్యం ఉంది. ఒక రాజకీయ కుటుంబం నుంచి మీరు రావడం, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, న్యాయవాదిగా, రాజకీయాల్లో అనేక దశాబ్దాలు మీ తండ్రిగారు పని చేయడం, అనేక విషయాల గురించి సహజంగానే ఒక అవగాహన మీకు ఏర్పడటం, అలాగే ఉన్నత విద్యను అభ్యసించడం, గడచిన కాలంలో రెండవ వైపు డెమోక్రటిక్ సిస్టంలో పొలిటికల్ పార్టీలో మీరు సెక్రటరీగా, జనరల్ సెక్రటరీగా, ప్రదేశ్ కాంగ్రెస్‌లో కూడా తమరు పని చేయడం వలన.

అలాగే అసెంబ్లీలో ఉన్నప్పుడు కూడా లైబ్రరీ కమిటీ ఛైర్మన్‌గా తమరు పని చేశారు. లైబ్రరీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటూ ఏదో కాలక్షేపంగా ఉండకుండా, లైబ్రరీని అభివృద్ధి చేయాలని ప్రణాళికలు వేసి విజయవంతమైనారు. అలాగే, House Committee on Sarva Siksha Abhiyaan and District Primary School Education Project ఛైర్మన్‌గా ఒక నాలుగు సంవత్సరాలు పని చేశారు. అలాగే, Legislature Committee on Wild Life Protection ఛైర్మన్‌గా కొంత కాలం పని చేశారు.

అదే విధంగా, అసెంబ్లీలో 1952వ సంవత్సరం నుండి 2004వ సంవత్సరం వరకు జరిగిన అన్ని డిబేట్స్‌ను డిజిటైజ్ చేసే కార్యక్రమాన్ని అప్పటి స్పీకర్‌గారు మీకు అప్పగిస్తే, బ్రంహ్మాండంగా ఆ కార్యక్రమాన్ని పూర్తి చేసి లైబ్రరీలో దానిని ఉంచగలిగారు. అలాగే, Common Wealth Parliamentary Conferences లో పాల్గొని ఉపన్యాసాలు చేశారు. విదేశాల్లో పర్యటించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన విషయాలను అధ్యయనం చేసి రిపోర్టును సబ్మిట్ చేశారు. ఇటీవల అమెరికా, వాషింగ్టన్ వెళ్లిన పారిశ్రామిక ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. ఇవన్నీ నేటి మీ బాధ్యతలను నిర్వర్తించడంలో దోహదం చేస్తాయని మా అందరి

నమ్మకం. అందుకోసం ఈ ఎంపిక చాలా సరైనది, సరైన సమయంలో మీరు ఈ బాధ్యతలను స్వీకరించారని నేను నమ్ముతున్నాను.

ఇక, మన శాసన సభ విషయంలో కొంత గట్టి ప్రయత్నం తమరి తరఫున చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలు ఆశించిన మేరకు సభ నడవకపోతే సహజంగానే మిమ్మల్ని, ఎదురుగా ఉన్న పొలిటికల్ పార్టీలను, పార్టీలలోని సభ్యులను ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి లేకపోతే తక్కువ భావం ఏర్పడే పరిస్థితి ఉంది. నేడు ఆ పరిస్థితిని చక్కదిద్దవలసిన అవసరముంది. రానురాను శాసన సభ్యులు కేవలం తమ నియోజక వర్గాలకే పరిమితమైపోతున్న పరిస్థితి కూడా ఉంది. అది కరక్టు కాదనేది నా అభిప్రాయం. శాసన సభ చట్టాలు చేయడం లోను, అనేక చట్టాలలో ఉండే లొసుగులను చూపించడం లోనూ, ప్రభుత్వ నిర్ణయాలు.. అలాగే శాసనసభ అంటే చాలా మంది అంటారు నేను దానితో అంగీకరించను. ఇదేదో చర్చ జరిగితే ప్రభుత్వానికి నష్టం జరిగిపోతుందనే భావన మాకు ఎప్పుడూ లేదు. మాకు కూడా శాసన సభ అనేది సరైన వేదిక. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి పౌరులకు, అమలు చేయాల్సిన అధికారులకు క్లారిటీ ఇవ్వడానికి ఇది సరైన వేదికని నా అభిప్రాయం.

ఒక సందర్భంలో నాకు గొప్ప ఎక్స్‌పీరియన్స్ ఉంది. మన అవుటర్ రింగు రోడ్డు దేశంలోనే చాలా గొప్పగా నిర్మాణం జరిగింది. ఆ నిర్మాణాన్ని అనుమానిస్తూ, వార్తా పత్రికల్లో ఎన్నో రకాలైన అపోహలను రాశారు. అలాగే, వార్త పత్రికల ద్వారా రాజకీయ పార్టీలు కూడా రకరకాల అభిప్రాయాలను వెలిబుచ్చాయి. అనేకమైన మోటివ్స్‌ను ఎట్రిబ్యూట్ చేశారు. ఒక రోజు శాసన సభలో దాని గురించి పూర్తిగా చర్చ జరిగితే, ప్రభుత్వం తరఫు నుంచి ఒక రెండు గంటలు అన్ని అంశాలకు సంబంధించి సమాధానమిస్తే, ఆ మరుసటి రోజు నుంచి పత్రికల్లో ఒక్క వార్త కూడా నెగెటివ్‌గా రాసిన సందర్భాలు లేవని మీకు మనవి చేస్తున్నాను.

అందుకోసం చాలా మంది అనుకునే విధంగా డిబేట్ జరగడం అనేది రూలింగ్ పార్టీకి disadvantage అని అనుకుంటూ, అదేదో రూలింగ్ పార్టీ దానిని ప్రోత్సహిస్తుందని అనుకుంటున్నారు. అది కరక్ట్ కాదు. సభా నాయకులు ఇప్పటికే చెప్పారు. మా తరఫు నుంచి పూర్తి సహకారం ఉంటుంది. డిబేట్స్ జరగాలని కోరుకుంటున్నాం. డిబేట్స్ జరగడం ద్వారా ప్రతిపక్షాలు ఏ విధంగానైతే వారి అభిప్రాయాలను చెప్పదలుచుకుంటారో, అదే విధంగా ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి పౌరులకు చెప్పడానికి అవకాశం దొరుకుతుందని అభిప్రాయపడిన పార్టీ ఇది. అందుచేత, ఆ అవకాశాన్ని మాకు కూడా ఇప్పించాలని మేము కోరుతున్నాము.

అలాగే గౌరవ సభ్యులు కూడా వారి వారి ప్రాంతాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి శాసన సభలో ప్రస్తావించాలనే ఆతృత వారిలో కనిపిస్తూ ఉంటుంది. ఇదంతా జరగాలంటే, ప్రాథమికంగా ముందు పొలిటికల్ పార్టీలను, సభ్యులను మీరు ట్యూన్ చేయవలసిన అవసరముంది. ఇచ్చిన సమయాన్ని బట్టి.. ఒక సభ్యునికి విపరీతంగా సమయం తీసుకొని మాట్లాడే సమర్థత వారికుండవచ్చు, కానీ ఉండే పరిమితమైన సమయంలో పెద్ద సంఖ్య కలిగిన పార్టీలు, ఆ తరువాత సంఖ్య కలిగిన పార్టీలు ప్రపోషనేట్‌గా సమయం రాకపోతే, ఉన్న సమయం రాలేదన్న అసంతృప్తి వారిలో ఉంటుంది. ఎక్కువ మందిని అకామడేట్ చేయలేని పరిస్థితి మీకు కూడా ఉంటుంది. అందుకోసం మీరు విజయవంతం కావాలంటే, ముందు మేము క్రమశిక్షణతో ఉండాలి. ఇచ్చిన సమయంలో పూర్తి చేయగలగాలి. ఇది మీరు తప్పనిసరిగా చేయగలరనే విశ్వాసం నాకుంది.

మ. 12.20

ఎప్పుడూ స్పీకర్ ఎన్నిక పోటీ లేకుండా సాంప్రదాయబద్ధంగా ఎలా జరిగిందో అదే ప్రయత్నం ఇక్కడ చేశాం. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ స్పీకర్ పోస్టుకు పోటీ ఎందుకు పెట్టారనే వివరణ వారే ఇచ్చారు. అందుచేత మేం ప్రయత్నం చేయలేదన్నది కరెక్ట్ కాదు. ఇంకొక ప్రయోజనం కోసం వారు పోటీ పెట్టారు. దానిని కూడా మేం ఆహ్వానించాం. ఇదేం పెద్ద అభ్యంతరకరమైన విషయమని నేను అనుకోవడం లేదు. సభ్యులు మల్లేశ్ గారు చెప్పిన అభిప్రాయాన్ని నేను తప్పు పట్టను కానీ అది కరెక్ట్ మాత్రం కాదు. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ ట్రెజరీ బెంచెస్ నుంచి చేయవలసిన ప్రయత్నమంతా చేశారని ఈ సందర్భంగా మనవి చేస్తూ మీరు విజయవంతం కావాలనే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీలోని మేమంతా పెద్ద ఎత్తున సహకరించి సరైన రిజల్ట్స్ రావడానికి కృషి చేస్తామని మనవి చేసుకుంటూ, మీరు విజయవంతం కావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జె. గీతారెడ్డి (భారీ పరిశ్రమల శాఖా మంత్రి): అధ్యక్షా, పార్టీలకు అతీతంగా నేను శాసన సభలో ఉన్నటువంటి మహిళలందరి తరఫున మీకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీరు సభాపతిగా పదోన్నతి పొందినందుకు నాకు చాలా ఆనందంగా ఉన్నది. మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఎంతో కష్టపడి పని చేసిన వ్యక్తి. మిమ్మల్ని స్పీకర్ పోస్టు వరించిందంటే నిజంగా మీకు న్యాయం జరిగిందని నేను భావిస్తున్నాను. మీరు రాజకీయాలలోకి వచ్చే ముందే మీ గురించి నాకు తెలుసు. మీరు ఎప్పుడు కూడా చిరునవ్వుతో సౌమ్యమైనటువంటి తత్వంతో ఉండే వ్యక్తి. You are a sportsman. హౌస్ కూడా మీ నుంచి ఎక్స్‌పెక్ట్ చేసేదేమిటంటే స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్‌ను ఇక్కడ తప్పనిసరిగా పాటిస్తారని, నిష్పక్షపాతంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. అంతే కాకుండా మీ వయసు చిన్నదని అందరు సభ్యులు చెబుతున్నారు. నిజంగా మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఉండి కష్టపడి పనిచేశారు కనుక మిమ్మల్ని అదృష్టం వరించింది, మీరు సభాపతి పోస్టుకు అర్హులు కూడా. అంతే కాకుండా మీ వయసుకు మించిన మెచ్యూరిటీని మీరు ప్రదర్శిస్తూ వచ్చారు. డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు మీరెప్పుడు కూడా కోపం ప్రదర్శించినట్లు నేను నిజంగా చూడలేదు, మలేశ్ గారు మీరు కోపం ప్రదర్శించినట్లుగా ఎప్పుడు చూశారో నాకైతే తెలియదు. ముఖ్యంగా నేను మహిళల తరఫున మాట్లాడుతున్నాను కాబట్టి సభలో మాట్లాడటానికి మహిళలకు మీరు ఎక్కువ అవకాశాలివ్వాలి, ఎందుకంటే దేశ వ్యాప్తంగా మహిళా శకం నడుస్తున్నది, మహిళలకు ఎన్నో రకాల సమస్యలుంటాయి. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సభలో మాట్లాడేందుకు అవకాశమివ్వాలి. మహిళలకు కేవలం క్వశ్చన్స్‌లోనే కాకుండా డిస్‌కషన్స్‌లో కూడా పాల్గొనే అవకాశమివ్వాలి. వెస్ట్ బెంగాల్‌లో మహిళలు బాగా రాణిస్తున్నారు. వెస్ట్ బెంగాల్‌లో వాళ్లను తరిమి కొట్టింది మమతా దీదీ. అలాగే సౌత్‌లో అమ్మగారు జయలలిత వచ్చారు. అక్కడ బెహన్‌జీ గారున్నారు, ఇక్కడ షీలా దీక్షిత్‌గారున్నారు. సెంట్రల్‌లోనేమో మేడమ్ సోనియాగాంధీ గారున్నారు, లోక్‌సభ స్పీకర్‌గా మీరా కుమారి గారున్నారు, ప్రెసిడెంట్‌గా ప్రతిభాపాటిల్ గారున్నారు కాబట్టి మీరు తప్పనిసరిగా మహిళలకు న్యాయం చేస్తారని కోరుకుంటూ మీకు మరొక్కసారి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియపరుస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ (గృహ నిర్మాణ శాఖ మంత్రి): అధ్యక్షా, మీరొక రాజకీయ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ ఏదో తండ్రి చాటు బిడ్డగా కాకుండా సెల్ఫ్ మేడ్ పొలిటీషియన్‌గా పైకి రావడం, ఎప్పుడూ నిరంతరం పార్టీ కోసం పని చేయాలనే తపన, మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పటికీ గాంధీభవన్‌లో మీరు పార్టీ కోసం పడే తపన, పార్టీ పట్ల మీకున్న కమిట్‌మెంటే అతి చిన్న వయస్సులోనే మిమ్మల్ని ఈ స్థాయికి తెచ్చిందని

నా భావన. అలాగే గుంటూరు జిల్లా నుంచి మొదటి సభాపతిగా నిశ్శంకరావు వెంకటరత్నం పని చేశారు, రెండవసారి సభాపతిగా మీకు అవకాశం దక్కినందుకు గుంటూరు జిల్లా తరఫున మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. ఇందాక ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, చూపు ఒక పక్కన కాకుండా మీరు నిష్పక్షపాతంగా ఉండాలని, సభ ఎక్కువ సమయం నడపాలని అన్నారు. ఈ శాసన సభలో మంత్రిగా నేను కూడా అదే కోరుకుంటున్నాను. ప్రతిపక్ష నాయకులు గారు సమస్యలను తీసుకొని వచ్చి ఎక్కువ సమయం చర్చించడానికి సమయం కేటాయించాలంటే అభ్యంతరం లేదు గానీ మేం మాత్రం సభను నడపనివ్వం, మీరు మాత్రం నడపాలనే సిద్ధాంతం కాకుండా ఈ సభ ఎక్కువ సమయం నడవాలని, ఈ సభలో ఎక్కువ సమస్యలను చర్చించి వాటికి పరిష్కారం చూపించాలన్నదే మా కోరిక మరియు ప్రభుత్వం కోరిక కాబట్టి మీరు ఉప సభాపతిగా చూపించినటువంటి కెపాసిటీని, టాలెంట్‌ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని కచ్చితంగా భావిస్తూ గుంటూరు జిల్లా తరఫున మరొక్కసారి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: All the Members please co-operate. గౌరవ సభ్యులందరు కూడా ఎంతో ప్రేమతో అభినందించినందుకు ధన్యవాదాలు. వారి ఆశీర్వచనంతోనే నేను ఈ రోజు ఈ పవిత్ర స్థానంలో కూర్చున్నాను. రాష్ట్ర ప్రజలకు మనందరం కూడా బాధ్యతతో ఈ శాసన సభలో ఎంతో హుందాతనంగా మన గౌరవాన్ని పెంచుకునే విధంగా మనమందరం కృషి చేయాలి. పెద్దలు చాలా చక్కటి సూచనలు చేశారు, వాటన్నింటిని కచ్చితంగా పాటించవలసిన బాధ్యత కూడా ఉన్నది. ఇందాక సభ్యులు చెప్పినట్లుగా ఈ స్థానంలో ఎవరు కూర్చున్నా కూడా ఈ సభ ఇస్తున్న పవర్స్‌ను ఈ ఛైర్ డ్రా చేస్తుంది. అది బేస్ చేసుకున్నప్పుడు కచ్చితంగా మనం ఏ విధంగా స్పందిస్తున్నాము అనేది మన అభిప్రాయాలను, మన నియోజకవర్గ ప్రజలు మనం పనిచేసే తీరును చూసి వాళ్లు కూడా రాబోయే రోజులలో రాజకీయాలలోకి వచ్చేటట్లుగా, యువతకు మనం స్ఫూర్తిగా ఉండేటట్లుగా వ్యవహరించాలి. సెల్ఫ్‌లెస్ సర్వీసెస్‌తో త్యాగాలు చేసిన మన జాతిపిత మహాత్మాగాంధీ గారిని ఒక గొప్ప ఉదాహరణగా తీసుకుని సామాజిక న్యాయం కోసం ఏ విధంగా మన పెద్దలు డా.బి.ఆర్.అంబేద్కర్ గారు ఆ రోజు పోరాడారో అదొక స్ఫూరిగా తీసుకుని యువతకు మార్గదర్శకం, విజన్, హోప్ చూపించిన రాజీవ్‌గాంధీ గారిని ఒక ఉదాహరణగా తీసుకుని రాబోయే రోజులలో మనందరం ఒక మంచి టీమ్ స్పిరిట్‌తో పని చేద్దాం. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ రిఫరీగా ఉండమని అన్నారు. I don't like that. I would like to be a team player. ముఖ్యమంత్రి గారు ఇందాక చెప్పినట్లుగా మేమిద్దం కూడా క్రీడాకారులమే కనుక అదే స్పిరిట్‌తో ముందుకు తీసుకెళ్లి ఏకతాటిపైన మన రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలు తీర్చే విధంగా, పేదవారికి ఎటువంటి సమస్యలున్నాయో వాటిని ఈ సభలో లేవనెత్తేటట్లు సభా సమయాన్ని ఏ మాత్రం వృధా చేసుకోకుండా ప్రతి ఒక్కరం కృషి చేస్తే నిజమైన న్యాయం మనం చేయగల్గుతాం, ఎంతో క్లిష్టమైన పరిస్థితులను మనం ఎదుర్కొంటున్నాం, వాటిని అధిగమించాలంటే ఏకతాటిపైన మన రాష్ట్ర అభివృద్ధి కోసం అంకితభావంతో కలిసి పని చేసినప్పుడే ఇటువంటి కార్యక్రమాలను మనం ముందుకు తీసుకెళ్లగల్గుతాం.

కమిటీస్ గురించి ప్రత్యేకంగా రంగారెడ్డి గారు చెప్పారు. నేను 2004 నుంచి 2007 సంవత్సరం వరకు ఒక కమిటీలో సభ్యుడిగా ఉన్నాను. కమిటీస్ అంటే నిజంగా మినీ లెజిస్లేచర్‌గా మనం భావించాలి. శాసన సభ గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడుకుంటూ కమిటీలలో ప్రజా సమస్యలను పరిశీలించి, వాటికి పరిష్కారాలను మనం కమిటీ రిపోర్ట్‌ల రూపంలో శాసన సభలో ప్రవేశపెట్టినచో కచ్చితంగా మనం ప్రభుత్వాన్ని నిలదీయగల్గుతాం, అటువంటి అవసరం, సందర్భం ఈ రోజు వచ్చింది. కేవలం ట్రాన్స్‌పరెన్సీ, అకౌంటబిలిటీ

అంటే సరిపోదు. మనం కూడా ఆ విధంగానే నడుచుకోవాలి. ప్రతి ఒక్కరం కూడా ఎంతో అకౌంటబిలిటీగా ఉంటూ మన బాధ్యతలు మనం సక్రమంగా నెరవేర్చినప్పుడే రాష్ట్ర ప్రజలు మనల్ని ఆశీర్వదిస్తారు. శాసన సభ్యులు ఎవరైతే ఎక్కువ పని చేస్తారో, శాసన సభలో జరిగే డిస్కషన్స్‌లో ఎక్కువగా పార్టిసిపేట్ చేస్తారో అటువంటి అంశాలను పత్రికల్లో కవర్ చేయకుండా కొంత మంది మీడియా మిత్రులందరు మర్చిపోతుంటారు. దయచేసి అటువంటివి జరగకుండా రాబోయే రోజులలో శాసన సభలో జరుగుతున్న చర్చల గురించి ఎవరైతే గంటలు గంటలు, రోజులు రోజులు ప్రిపేర్ అయి వచ్చి శాసన సభలో ఎవరైతే గౌరవ సభ్యులు మాట్లాడతారో, అటువంటి వారు మాట్లాడిన అంశాల గురించి పత్రికల ద్వారా ప్రజానీకానికి తెలిసే విధంగా పత్రికల్లో ప్రచురించాలని మీడియా మిత్రులను కోరుతున్నాను. ఈ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు, అదే విధంగా చిరంజీవి గారు, మిత్రులు కిషన్‌రెడ్డి గారు, జూలకంటి రంగారెడ్డి గారు, మల్లేశ్ గారు అలాగే పెద్దలు జయప్రకాశ్ నారాయణ్‌గారు, ధర్మాన ప్రసాదరావు గారు, గీతారెడ్డి గారు, కన్నా లక్ష్మీ నారాయణ గారు, ఎంఐఎం పార్టీ నుంచి అహ్మద్ పాషా ఖాద్రీ గారు అభినందించారు, సూచనలు చేశారు. I missed my dear friend Sri Akbaruddin Owaisi on this occasion.. I think all of us should work with lot of humility. We should work with dedication for aspiring that the House should come up to the levels and the traditions that the Hon'ble Speakers are maintaining.

మ.12.30

గతంలో సభాపతిగా ఉన్న కె.ఆర్. సురేష్ రెడ్డిగారు, తరువాత కిరణ్‌కుమార్ రెడ్డిగారు, ఈ రోజు నేను, డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకోబడుతున్న మల్లు భట్టివిక్రమార్క గారు మేమంతా కూడా హైదరాబాదులోని నిజామ్ కళాశాలలో చదువుకొని ఒక చక్కటి సాంప్రదాయాన్ని తీసుకువచ్చాము. మా పెద్దలు మాకు నేర్పించిన మంచి ఆలోచనలకు అనుగుణంగా, గౌరవాన్ని పెంచేటట్లు, సభ హుందాతనాన్ని ప్రవర్తించేటట్లు ప్రయత్నం చేస్తాము. Please treat me as your friend. It is the duty of the Speaker to protect the rights of all of you cutting across party lines. The rights and privileges of each and every Member should be protected. I agree with you cent per cent.

ఈ రోజు కొన్ని ప్రాంతాలలో కొన్ని ప్రభుత్వ శాఖలలో సరైన రీతిలో గౌరవం లభించడం లేదని కొంత మంది శాసన సభ్యులు బాధ పడుతున్నారు. ఈ విషయంలో తప్పకుండా మన కమిటీలను పటిష్టం చేసుకొని అందరం సభా గౌరవాన్ని, శాసన సభ్యుల హక్కులను కాపాడేటట్లు ప్రయత్నం చేద్దాము. ప్రతి ఒక్కరూ ఇందులో పాలుపంచుకొంటారని ఆశిస్తూ, మరొక్కసారి అందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

## గౌ. ఉప సభాపతి ఎన్నిక

MR.SPEAKER: Now, we will move ahead with the next item, namely, the Election of Deputy Speaker.

There are two candidates in the field for Election of Deputy Speaker. They are, Sri Mallu Bhatti Vikramarka and Sri Suddala Devaiah.

Now, the House is insisting for Division. Let us go for Division.

మ.12-40

Please resume your seats. I request Members who are neutral, please raise.

( No body stood up )

I shall now announce the result of the division.

| | |
|---|---|
| Sri Mallu Bhatti Vikramarka | 164 |
| Sri Devayya Suddala. | 88 |
| Neutrals | None. |

Sri Mallu Bhatti Vikramarka is declared to have been elected as the Deputy Speaker of Andhra Pradesh Legislative Assembly.

Sri Mallu Bhatti Vikramarka has been a very active Legislator and a close friend of mine. I think both of us will live up to the expectations of this august House. We will definitely work in a perfect team and in the coming days, I think, all of us will certainly appreciate the work put by the young team of Speaker and Deputy Speaker.

I now request the Hon'ble Chief Minister the Leader of the House, Leader of Opposition and the Floor Leaders to please conduct Sri Mallu Bhatti Vikramarka, Deputy Speaker to the Chair.

## పదవీ స్వీకారం చేసిన గౌ. ఉప సభాపతికి అభినందనలు

( At this juncture, Sri Mallu Bhatti Vikramarka was conducted to the Chair around 12-48 p.m. by the Hon'ble Chief Minister, Leader of Opposition and the Floor Leaders. Sri Mallu Bhatti Vikramarka took the Chair. Then he was congratulated by the Ministers and Members of the House.)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : ఈ రోజు మొట్టమొదటి సారిగా స్పీకర్, డెప్యూటీ స్పీకర్ పదవులకు మనం సాంప్రదాయం కంటే కొంత భిన్నంగా ఎన్నికలు జరుపుకోవడం జరిగింది. స్పీకర్, డెప్యూటీ స్పీకర్‌లు ఒకే రోజు బాధ్యతలు చేపట్టడమన్నది మన శాసన సభ చరిత్రలో ఇదే మొదటి సారి అనుకొంటాను. ఇప్పుడున్న పరిస్థితుల వల్ల మనం ఇలా చేసుకోవడం జరిగింది. స్పీకర్‌గా ఎన్నిక కాబడిన మనోహర్ గారు, డెప్యుటీ స్పీకర్‌గా ఎన్నిక కాబడిన మీరు నేను కలిసి నిజాం కాలేజీలో చదువుకోవడం జరిగింది. మనతో బాటు మాజీ స్పీకర్ శ్రీ సురేష్‌రెడ్డి గారు మరియు ఇక్కడ ఉన్న కొంత మంది శాసన సభ్యులం కలిసి చదువుకోవడం జరిగింది. మీరు నిజాం కాలేజీ నుండి చదువు పూర్తి చేసిన తరువాత, ఎమ్.ఏ. సెంట్రల్ యూనివర్శిటీలో చేశారు. తదుపరి సోషల్ కాజేస్‌లో మీరు యాక్టీవ్‌గా పని చేస్తూ, అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత, కృషి, పట్టుదలతో మీరు పార్టీలో అంకిత భావంతో పనిచేయడం వల్ల మిమ్మల్ని అదిష్టానవర్గం మరియు కాంగ్రెస్ నాయకత్వం 'కష్టపడి పనిచేసే వ్యక్తి మల్లు భట్టివిక్రమార్క' అని గుర్తించింది. తొలుత మీరు లోకల్ బాడీస్ ద్వారా ఎమ్.ఎల్.సి.గా కౌన్సిల్‌కి వచ్చారు. తరువాత ఎమ్.ఎల్.ఏ.గా ఎన్నిక కాబడి రెండు సంవత్సరాలుగా చీఫ్ విప్‌గా

పనిచేస్తూ, నేడు డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నిక కావడం సంతోషకరం. వీటితోబాటు మీరు వివిధ ఆర్గనైజేషన్స్‌లో పనిచేస్తున్నారు. ఈ శాసన సభకి అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా యువకులే ఎన్నిక కావడం విశేషం. మీరు ఈ సభకి కొత్త గౌరవాన్ని తెస్తారని ఆశిస్తున్నాను. మన సభా సాంప్రదాయాలు, మనకున్న పద్ధతులను మరింత మెరుగుపరచి ఎక్కువ సమయం ప్రజలకు సంబంధించిన చర్చలు సభలో జరిగేట్లు , చర్చల ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం ఈ సభ ద్వారా లభించే విధంగా మీరు చేస్తారన్న ఆశాభావం నాకు పూర్తిగా ఉంది. స్పీకర్‌గా, డెప్యూటీ స్పీకర్‌గా మీరిద్దరూ ఈ హౌజ్ యొక్క ప్రిస్టేజీని పెంపొందించే విధంగా, ఈ సభని 'బెస్ట్ అసెంబ్లీ'గా తీర్చి దిద్దడానికి అన్ని చర్యలు తీసుకొంటారన్న నమ్మకం నాకు పూర్తిగా ఉంది. కాంగ్రెస్ పార్టీ వారంతా మిమ్మల్ని డెప్యూటీ స్పీకర్‌గా చేసినందుకు వారందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఈ రోజు డెప్యూటి స్పీకర్‌గా మీరు ఎన్నికైనందుకు తెలుగుదేశం పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. రెండు సంవత్సరాలు ఎమ్.ఎల్.సి.గా కౌన్సిల్లో మీరు ఉండడం, తరువాత, మొదటిసారి ఎమ్.ఎల్.ఏ.గా గెలిచి రెండు సంవత్సరాలు చీఫ్ విప్‌గా పనిచేయడం, తద్వారా మీకు వచ్చిన అనుభవంతో నేడు డెప్యూటి స్పీకర్‌గా ఎన్నిక కావడం జరిగింది. దీనికి మా పార్టీ తరఫున అభినందిస్తున్నాను. యువకులైన మీరు డెప్యూటీ స్పీకర్‌గా, మనోహర్‌గారు స్పీకర్‌గా ఎన్నిక కావడం జరిగింది. మీరిరువురూ ఈ సభ సజావుగా, హుందాగా నడపాలని నేను కోరుతున్నాను.

మ. 12.50

తెలుగు దేశం పార్టీ తరఫున మేం మీకు అన్ని విధాలుగా కన్‌స్ట్రక్టివ్‌గా సహకరిస్తాం. మీరు పార్టీలో ఎమ్మెల్యేగా వున్నారు. చీఫ్ విప్‌గా కూడా వున్నారు. చీఫ్ విప్ అంటే ఎమ్మెల్యేలకు చాలా దగ్గరగా వుండి వ్యవహరించాల్సివుంటుంది. అలా మీరు పనిచేశారు. ఇప్పుడు మీరు డెప్యూటీ స్పీకర్ అయ్యారు. ఇప్పుడు మీరు డెప్యూటీ స్పీకర్ కుర్చీలో కూర్చున్నారు కాబట్టి ఆ కుర్చీలో కూర్చున్నంతవరకూ పార్టీలకు అతీతంగా పని చేయాలని, చేస్తారని ఆశిస్తున్నాను. అన్ని విధాలుగా, పూర్తిగా సహకరిస్తామని నేను మనస్ఫూర్తిగా చెబుతున్నాను. మరొకసారి మనస్ఫూర్తిగా తమరిని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. చిరంజీవి : అధ్యక్షా, ఇలాంటి ప్రముఖమైనటువంటి పదవులను అలంకరించినటువంటి మీకు మా ప్రజారాజ్యం తరఫున వున్నటువంటి సభ్యులం యావన్మందిమీ అభినందిస్తున్నాం. ఈ పదవులలోకి రావాలంటే రాజకీయంగా కొన్ని పద్ధతులుంటాయి. అయితే, మామూలుగా జరిగే ఎన్నిక సాంప్రదాయాల ప్రకారం ఎన్నిక ఈ సారి జరగకపోవడం అన్నది మనం తప్పుగా భావించక్కర్లేదు. ప్రజాస్వామ్యంలో పదవిలోకి రావడం అన్నది చాలా గర్వించతగిన విషయం. అత్యధిక సభ్యులు మీకు ఈ రోజు ఈ అవకాశం కల్పించడం జరిగింది. అందుకు మీ పనితనమే కారణం. గతంలో మీరు చీఫ్ విప్‌గా వుండి అందరి మన్ననలను పొందారు. అందుకే మీకు ఈ రోజు చీఫ్ విప్ పదవి నుండి ఈ డెప్యూటీ స్పీకర్ పదవి వచ్చింది. మీరు మీ పాలన సమర్థంగా చేస్తారనే నమ్మకం మాకు వుంది. ఎందుకంటే గత రెండు సంవత్సరాలుగా మీరు చీఫ్ విప్‌గా అందరినీ కలుపుకుని, ప్రతి ఒక్కరికీ తల్లో నాలుకలా వుండి, అందరి మన్ననలను పొందడం, అందరి సమస్యలను పరిష్కరించడంలో చక్కగా పని చేయడం మేం చూశాము. అందువల్లనే ఈ రోజు మీకు ఈ

డెప్యూటీ స్పీకర్ పదవి రావడం జరిగింది. చీఫ్ విప్‌గా నిజంగా మీరు సమస్యల పరిష్కారంలో చాలా చక్కగా , సమర్థంగా పనిచేశారు. అలాగే యిప్పుడు మీరు ఈ డెప్యూటీ స్పీకర్ పదవికి కూడా వన్నెతీసుకువస్తారని , ఖచ్చితంగా ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకుని కొనసాగే చర్చలలో మీరు నిస్పక్షపాతంగా వుంటారని భావిస్తున్నాను. మీ బాధ్యతలను మీరు సక్రమంగా కొనసాగిస్తారని భావిస్తున్నాను. మీకు అన్నిరకాలుగా మేము, మా మిత్రపక్షాలు, ప్రతిపక్షాలు, ఇతర పక్షాల నాయకులు అందరం కోపరేట్ చేస్తామని మా అందరి తరఫునా కూడా నేను తమకు నా అభినందనలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి): అధ్యక్షా, ఖమ్మం జిల్లా నుంచి ఎన్నికైన మీరు ఉప సభాపతిగా ఎన్నికైనందుకు నా తరఫున, మా తెలుగు దేశం పార్టీ తరఫునా,ఖమ్మం జిల్లా ప్రజలందరి తరఫునా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ పదవిలో మీరు అందరి మన్ననలనూ పొందే విధంగా పనిచేసి, మన ఖమ్మం జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అదే విధంగా సభలో దళిత వర్గాలకు చెందిన సమస్యలు చర్చకు వచ్చేవిధంగా , వారి హక్కులను కాపాడటంలోనూ, వారికి అన్యాయం జరగకుండా సభలో చర్చలకు అవకాశం కల్పించవలసిందిగా కోరుకుంటున్నాను.

గౌరవ సభ్యులు నాదెండ్ల మనోహర్ గారు సభాపతిగానూ, మీరు ఉప సభాపతిగానూ వున్నారు. మీరు చర్చలలో అందరి హక్కులనూ కాపాడే విధంగా అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జె. రంగా రెడ్డి : అధ్యక్షా, తమరు యిప్పటి వరకూ చీఫ్ విప్‌గా పని చేస్తూ వచ్చారు. ఇప్పుడు డెప్యూటీ స్పీకరుగా ఎన్నికైనందుకు మా పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. స్పీకరు గారితోబాటు మీరు కూడా సభలో ప్రధానమైన పాత్ర తీసుకోవలసిన బాధ్యత కలిగివుంటారు. సభను నడిపించే విషయంలో, సభలోఅనేక సమస్యలు చర్చకు వచ్చే విధంగా, సభ్యులు లేవనెత్తిన సమస్యలపై గౌరవ మంత్రుల నుండి సమాధానం రాబట్టడంలో గాని, లేదా తర్వాత వ్రాత పూర్వకంగా వారి నుండి సమాధానాలను పంపించే విధంగా చేయవలసి వుంది. ఆ విధంగా తప్పకుండా సమాధానాలను పంపించే ఏర్పాటు జరుగుతుందని గతంలో, ఈ శాసన సభలో హామీ యిచ్చారు. అయినా కూడా , సభలో హామీ యిచ్చిన విధంగా సమస్యలకు సమాధానాలు యిప్పటి వరకూ రానటువంటి పరిస్థితులు యిప్పుడు చాలా వున్నాయి. సభలో చర్చించే ప్రతి అంశం, సమస్యపైనా సమాధానం వచ్చే విధంగా , జీరో అవర్‌లో మాట్లాడే అంశాలకు కూడా వ్రాత పూర్వకంగా సమాధానం వచ్చే విధంగా ఒక వారం రోజులో, పది రోజులో మాత్రమే అందుకు సమయం తీసుకుంటే బాగుంటుందని. ఆ విధంగా తమరు చూడాలని, ఆ విధంగా చూసినట్లైతే, అధికార యంత్రాంగం కదులుతుంది, ప్రభుత్వం కూడా కదిలి అందరికీ న్యాయం జరిగే అవకాశం వుంటుంది. తప్పనిసరిగా ప్రజలకు న్యాయం చేయడానికి అవకాశం వుంటుంది.

మొన్నటి వరకూ మీరు చీఫ్ విప్‌గా అందరి నుండీ మంచి మార్కులు ఏ విధంగా అయితే సంపాదించుకున్నారో అలాగే డెప్యూటీ స్పీకరుగా మంచి మార్కులు సంపాదించుకోవాలని, హుందాగా,బాధ్యతగా పనిచేస్తూ , సభకు గౌరవ ప్రతిష్టలను తీసుకువస్తారని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. మీ పాత్ర ఆ విధంగానే వుంటుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.సాంబశివ రావు (కొత్తగూడెం) : అధ్యక్షా, నా తరఫునా, మా పార్టీ తరఫునా, హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అదే విధంగా మా ఖమ్మం జిల్లా ప్రజానీకం తరఫునా కూడా మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. మీ వ్యక్తిత్వం, మీ పని విధానం ఇక్కడ అందరికంటే మాకు బాగా తెలుసు. మీరు చక్కటి విజ్ఞానం, సంయమనం కలిగిన వారు, విద్యావంతులు. గౌ. స్పీకరు నాదెండ్ల మనోహర్ గారు, మీరూ కూడా మంచి విషయాలన్నింటినీ పుణికిపుచ్చుకున్నటువంటి వారు. హెవీ పొలిటికల్ యాక్టివిటీ కలిగి వున్నటువంటి ఖమ్మం జిల్లాలోనే మీరు ఎంతో సంయమనంతో అందరి ప్రజల ఆదరాభిమానాలనూ పొందినటువంటి వారు. ఆ విధంగానే మీరు యిక్కడ కూడా రామ రాజ్యంలా దీనిని తీర్చిదిద్దాలి. మీరు ఫలానా పార్టీ అన్న విషయాలను మరచిపోయి, మీరు ఆ స్థానంలో కూర్చుంటున్నారు కాబట్టి, ఆ స్థానంలో జడ్జిగారు నిష్పక్షపాతంగా వ్యవహరించినట్లుగా , న్యాయమూర్తి పాత్రను హుందాగా నిర్వర్తించడంలో విజయంపొందాలని కోరుతున్నాను.

ఇంతకు ముందు ఒక చిన్న పొరపాటు జరిగింది. దానిని ముఖ్యమంత్రి గారు సరిదిద్దక పోయినట్లైతే అది ప్రజాస్వామ్యంలో ఒక తీరని మచ్చగా మిగిలిపోయేది. స్పీకరు స్థానానికి ఇద్దరు వ్యక్తులు పోటీపడితే, ప్రోటెం స్పీకరుగా వున్నటువంటి శ్రీ జె.సి.దివాకర రెడ్డి గారు ఉద్దేశ్యపూర్వకంగా అని నేను అనుకోను, వారు తొందరపాటుతో , ఏక పక్షంగా డివిజను తీసుకోకుండానే మనోహర్ గారిని స్పీకరుగా ప్రకటన చేశారు. తర్వాత, మన ముఖ్యమంత్రి గారు దానిని సరిదిద్దారు. అలా సరిజేయకపోయినట్లైతే ప్రజాస్వామ్యంలో అది తీరని మచ్చగా మిగిలిపోయేది. కాబట్టి, ఆ స్థానంలో కూర్చుంటున్నటువంటి మీరు, న్యాయ మూర్తిలాగా వ్యవహరించాలి. మీరు గాని, మన స్పీకరు మనోహర్ గారు గాని, ఆ స్థానంలో వుంటున్నారు కాబట్టి, మెచ్యూర్డ్ మైండ్‌తో, చాలా హుందాగా, సంయమనంతో, ఓర్పుతో, సభ్యులందరి భావాలను పరిగణనలోకి తీసుకోవాల్సివుంది. సహజంగా ఏ కుటుంబంలో అయినా, ఆ యింట్లో పెద్ద చిన్న వారికి తమ చేయి అందించి నడిపించడం జరుగుతుంది. అదే విధంగా తమరు పెద్ద పార్టీ, చిన్నపార్టీ అనే బయాస్డ్ విధానంగా కాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, వ్యవహరిస్తారని ఆశిస్తున్నాం. చిన్న పార్టీలకు మరింతగా మాట్లాడేందుకు అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

మన శాసన సభలో గౌరవ సభ్యులు జయ ప్రకాష్ గారు, లోక్‌సత్తా సభ్యులున్నారు. సభలో వారికి అవకాశం యిస్తే, ప్రసంగించడంలో వారికి వున్న విజ్ఞానంతో రాష్ట్ర భవిష్యత్తుకే గమ్యం, ఒక దశ–దిశ నిర్దేశించే విధంగా మాట్లాడుతారు. కాబట్టి మాట్లాడటంలో సమయం అన్నది ప్రతిసారీ ఇంత అనికాకుండా, మాట్లాడేటువంటి అంశం, దాని ప్రాధాన్యత అన్నది గమనించి, సందర్భాను సారంగా, పరిణితితో కూడిన ఆలోచనతో ప్రజాస్వామ్యంలో భారత దేశంలోనే అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో మన రాష్ట్ర శాసన సభ ఒక మకుటాయమాన స్థితిలో నిలచే విధంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాను. అందులో తమరు విజయవంతం కావాలని కోరుతున్నాను. మరొకసారి తమకు అభినందనలు తెలుపుతూ, తమరు అన్నివిధాలా సక్సెస్ కావాలని మరోసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.00

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): جناب ڈپٹی اسپیکر صاحب! قانون ساز اسمبلی، آندھرا پردیش کے ڈپٹی اسپیکر کے عہدہ پر آپ کے انتخاب پر مجلس اتحاد المسلمین کی جانب سے میں مبارکباد پیش کرتا ہوں اور امید کرتا ہوں کہ آپ بحسن خوبی ہاؤز کو چلانے میں بہتر خدمات انجام دیں گے، کیونکہ اس سے پہلے بھی بحثیت چیف وِپ تمام اراکین سے رابطہ قائم کرنے کا آپ کو خاص تجربہ رہا ہے۔ یہ کہتے ہوئے کہ مجلس اتحاد المسلمین ہاؤز کو بہتر چلانے میں آپ کے ساتھ تعاون کرے گی، میں پھر ایک مرتبہ مجلس اتحاد المسلمین کی طرف سے آپ کو مبارکباد دیتا ہوں۔ شکریہ۔

డా. జయప్రకాశ్ నారాయణ్‌: అధ్యక్షా, ఈ సభలో ఉప సభాపతిగా ఎన్నికైన సందర్భంగా మీకు నా మనఃపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. గత రెండేళ్ల కాలంలో ప్రభుత్వ పక్షాన చీఫ్ విప్‌గా మీరు వ్యవహరిస్తూ వాదనా పటిమను చూపించారు. వివక్షతకు గురైన వర్గాల పట్ల అపారమైన సానుభూతిని, ఆర్ద్రతను చూపెట్టారు. అలాగే ఒక పార్టీకి మీరు సేవ చేస్తున్నా కూడా సభా నిర్వహణలో పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుని పోయే సమన్వయ ధోరణిని చూపెట్టారు. ఆ కారణంగానే ఈ రోజు ఈ కీలకమైన బాధ్యత మీ భుజాల మీద పడింది. మీ బాధ్యతల నిర్వహణలో సహకరించవలసిన బాధ్యత మాకందరికీ వుంది. హుందాతనంతో, నిష్పాక్షికతతో ఈ సభను సభాపతి మరియు మీరు – ఉభయులూ నిర్వహిస్తారనే విశ్వాసం మాకుంది. మీకు సహకరించే బాధ్యత మాకున్నది.

ఈ రోజు మీద్వారా సభకు, సభ్యులకు చెప్పదలుచుకున్న దేమంటే అణగారిన వర్గాలకు సమాజంలో ఎదిగే అవకాశం రావాలంటే అది కేవలం ప్రజాస్వామ్యం ద్వారా, చట్టబద్ధ పాలన ద్వారా, ఈ చట్ట సభలలో హుందాగా చర్చలు జరగడం ద్వారా మాత్రమే అది సాధ్యం. ఎప్పుడైతే కండబలంతో మాత్రమే పనులు జరుగుతాయో, మందిని రోడ్ల మీద సేకరిస్తేనే నాయకులుగా ఎదుగుతారనే పరిస్థితి వస్తుందో అప్పుడు డబ్బున్న వాళ్లు, పరపతి వున్న వాళ్లు మాత్రమే పెరుగుతారు. అలా కాకుండా నిజాయితీ, సామర్థ్యం, ప్రజలకు సేవ చేసే అంకితభావం పెరగాలంటే ఈ చట్ట సభల ఔన్నత్యం పెరగాలి, సామర్థ్యం పెరగాలి, ఎన్నికలకు విలువ పెరగాలి. అందుకు మీరు ఉప సభాపతిగా కృషి చేస్తారనే విశ్వాసం మా అందరికీ వుంది. మీకు మరొకసారి మనసారా అభినందనలు తెలియజేస్తూ, మీకు సహకరిస్తామని హామీ ఇస్తూ, నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మీరు శాసన సభ ఉప సభాపతిగా ఎన్నికైనందుకు భారతీయ జనతా పార్టీ తరపున మిమ్ములను అభినందిస్తున్నాను. ఖమ్మం జిల్లా నుంచి, అందులో అనేక రకాలుగా వివక్షతకు గురైన వర్గం నుంచి వచ్చిన మీరు ఈ రోజు ఉప సభాపతి పదవిని అలంకరించడం సంతోషకరమైన విషయం . ఈ రోజు శాసన సభలో అన్ని వర్గాలకు సంబంధించి చర్చ జరగవలసిన అవసరం వుంది. ఈ రోజు గ్రామీణ ప్రాంతంలోని ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన మీరు, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పన లేక గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల గురించి సవివరమైన చర్చ జరపాలి. చర్చ జరగడమే కాదు పరిష్కారం కూడా కావాలి. సభలో చట్టాలు చేసేటప్పుడు జనరల్‌గా డెప్యూటీ స్పీకర్ గారు ఎక్కువగా కూర్చుంటారు. నేను శాసన సభకు వచ్చిన ఈ ఏడేళ్ల కాలంలో అనేక చట్టాలు చేశారు. ఆ సందర్భంగా ప్రతిపక్షాలు చేసిన మంచి సూచనలను ప్రభుత్వపరంగా స్వాగతించవలసిన అవసరం వుంది. కానీ దురదృష్టవశాత్తు అటువంటి సంఘటనలు జరగలేదు. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేసినప్పుడు వాటిని

స్వీకరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించే అధికారం డెప్యూటీ స్పీకర్‌గా మీకు, అలాగే స్పీకర్ గారికి అధికారం ఉంది. ప్రతిపక్షాల నుంచి మంచి సలహాలు, సూచనలు వచ్చినపుడు మీరు ఆ రకంగా చేయాలి. పేద కుటుంబాలకు సంబంధించిన, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. ఇప్పటికీ ఈ శాసన సభలో అడుగు పెట్టనటువంటి అనేక ఇతర పేద కులాలు, వందల కులాలున్నాయి. వాళ్లు రాలేకపోయినా వాళ్ల గురించి చర్చించి, వారి సమస్యల పరిష్కారంలో మీరు ప్రముఖ పాత్ర పోషించాలని, ఆ విధంగా మీరు సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని కోరుతున్నాం . అధికారంలోకి రావడం ఒక్కటే కాదు, పేద వర్గాల వారి సమస్యలను పరిష్కారం చేయడం, వారికి సంబంధించిన నిధులు, చట్టాలు, హక్కులను పరిరక్షించడంలో మీరు ప్రముఖ పాత్ర పోషించి, ఆ వర్గాల అభిమానాన్ని చూరగొనే దిశలో ప్రయత్నం చేస్తే మా అందరి సహాయ సహకారాలు మీకు అందుతాయని తెలియజేస్తూ, మీకు మనస్ఫూర్తిగా నా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు ఉపాధ్యాయ సంఘంలో కూడా పని చేశారు. ఉపాధ్యాయ సంఘంలో పని చేసిన మీరు నేడు డెప్యూటీ స్పీకర్ స్థానంలోకి రావడంతో రాష్ట్రంలో వున్నటువంటి ఉపాధ్యాయులంతా కూడా సంతోషపడతారు. కాబట్టి అన్ని వర్గాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో మీరు ప్రముఖ పాత్ర పోషించాలని, మీరు ప్రజల పక్షాన వుండే ప్రయత్నం చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః డెప్యూటీ స్పీకర్ సార్, మీరు నేటి ఎన్నికలో ఘన విజయం సాధించడం, డెప్యూటీ స్పీకర్ బాధ్యతలను చేపట్టడం మా అందరికీ చాలా సంతోషం కలిగించింది. మా అందరి తరపునా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను. ఉన్నత విద్యను అభ్యసించిన మీరు, కాంగ్రెస్ ఐడియాలజీని ఒంట పట్టించుకున్నటువంటి వ్యక్తులు . విద్య అనంతరం కాంగ్రెస్ కమిటీలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గానూ, కాంగ్రెస్ కమిటీ సెక్రటరీగానూ, 2006-08 సంవత్సరాలలో శాసన మండలి సభ్యులుగానూ, 2009 నుంచి శాసన సభ్యులుగా ఈ సభలో ఉంటూ, చీఫ్ విప్ బాధ్యతలను మీరు నిర్వహించారు. రాజ్యాంగబద్ధమైన పదవులు నిర్వహించడానికి అన్ని రకాల నేపథ్యం కలిగినటువంటి వ్యక్తి మీరు అని మేము నమ్ముతున్నాం . స్పీకర్ మరియు డెప్యూటీ స్పీకర్ – ఇరువురికి సంబంధించి జరిగిన నేటి ఎంపికపై అన్ని వర్గాల నుంచి హర్షం వ్యక్తమైంది. కారణం – మీరు నేరుగా ఈ రాజ్యాంబద్ధమైన పోస్టులను అధిరోహించిన వ్యక్తులు కారు. స్పీకర్‌గారికి గానీ, మీ కుటుంబానికి గానీ ఒక మంచి రాజకీయ నేపథ్యం వుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పని చేసిన అనంతరాములు గారు మీ సోదరులు . వారు కూడా ఈ దేశ ప్రధానిగా పని చేసిన రాజీవ్ గాంధీ గారితో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగివుండి, దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ గురించి, అన్ని వర్గాల ప్రయోజనాల గురించి అవగాహన కలిగిన వ్యక్తులు . అందుచేతనే నేను భావిస్తున్నది, చాలా మంది భావిస్తున్నదేమంటే – Constitutional post లలో వున్న వాళ్లు కేవలం వీకర్ సెక్షన్స్‌కు చెందిన వాళ్లయితే మాత్రం సరిపోదని. నేటి వ్యవస్థలో వుండే లోపాలను అర్థం చేసుకున్నటువంటి వాళ్లు, అవగాహన చేసుకున్నటువంటి వాళ్లు అటువంటి పోస్టులలో వుండాలని వీకర్ సెక్షన్స్‌యొక్క ప్రయోజనాలను కోరుతున్న వారి అభిప్రాయం . నేడు ఆ విధంగానే మీ ఎంపిక జరిగింది. పూర్తి అవగాహన కలిగి, నేటి democratic system లో అనేక సామాజిక వర్గాల స్థితిగతులను, వారి ఆవేదనను అర్థం చేసుకున్న వ్యక్తిగా మీరు ఇక్కడ వున్నారు. ఈ Constitutional post ఏదైతే వుందో, దీని ద్వారా అన్ని విధాల అలాంటి వర్గాలను రెప్రజెంట్ చేసే వ్యక్తిగా మీరు ఉంటారు. ఆ బాధ్యతలను మీరు సక్సెస్‌ఫుల్‌గా నిర్వర్తించగలరని , వారి ఆకాంక్షలకు అనుగుణంగా మీరు పని చేయగలరని నేను నమ్ముతున్నాను. శాసన సభ నుంచి వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడమంటే చాలా మంది అపోహ పడవచ్చు. అలాంటి అంశాలు ప్రస్తావించినపుడు, అలాంటి విషయాలు చర్చకు వచ్చినపుడు, అలాంటి వ్యక్తులకు అవకాశం

కల్పించడం ద్వారా ఆ విషయాలను వెలుగులోకి తీసుకరావడానికి అవకాశమున్న వేదిక ఇది. దానికి మీరు ఉప సభాపతిగా వుండే అవకాశం వచ్చింది. మేమందరమూ చాలా గర్వపడుతున్నాం, మీ బాధ్యతలు నిర్వర్తించడంలో మీరు విజయం సాధించాలని, మరిన్ని మంచి బాధ్యతలు నిర్వర్తించడానికి ఈ performance దోహదపడుతుందని నమ్ముతూ, మరొక్కసారి మా అందరి తరపునా మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ము.1.10

డా.ఎస్.శైలజానాథ్ (సింగనమల): అధ్యక్షా, మీరు ఉప సభాపతిగా ఎన్నిక కావడం వ్యక్తిగతంగా నాకు చాలా సంతోషంగా ఉంది. భట్టి గారు చాలా మంచి వారు. నేను ఊరికే ఈ మాట చెప్పడం లేదు. మంచిగా ఉండడం అనేది చాలా కష్టంగా ఉన్న ఈ రోజులలో, మంచిగా ఈ నిమిషానికి కూడా ఉన్న వాడు భట్టి అని, భట్టి మంచివాడు అని చెప్పడానికి నేను గర్వ పడుతున్నాను. అంతేకాకుండా భట్టి ఒక చక్కటి వ్యూహ కర్త. అతను పనిచేసే ప్రాంతంలో ఒక బలమైన పెట్టని కోటగా ఉండగలిగిన శక్తి ఉన్నటువంటి వాడు భట్టి. అన్నింటికీ మించి పేదల పట్ల ప్రత్యేకమైన ప్రేమ ఉన్నటువంటి వాడు. దళితుల పట్ల, బాధపడే వారిపట్ల నిజాయితీతో కూడిన నిబద్ధత కలిగి ఉండి, వారి కోసం పనిచేయాలి, పనిచేయడమే కాకుండా ఫలితాన్ని వారికి ఇవ్వాలనే నిజాన్ని నమ్మి పనిచేసే గొప్పవాడు భట్టి. అటువంటి భట్టి రాజ్యాంగబద్ధమైన పదవిలో అక్కడ కూర్చోవడం, నిజంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కష్టపడే వారికి, పేదలకి, ముఖ్యంగా హరిజనుల, గిరిజనుల, అట్టడుగు వర్గాల వారి జీవితాలలో మంచి మార్పు రాబోతుందని నేను ఆశిస్తున్నాను.

స్నేహితులారా! భట్టి ఈ రోజున అక్కడ కూర్చున్న తరువాత వారిపై మరింత బాధ్యత ఉందనే విషయాన్ని భట్టి గారిని గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను. నేను, భట్టి, మురళీ ముగ్గురం కలిసి ఈ అసెంబ్లీలో పనిచేసేవాళ్లము. ఈ మధ్యనే భట్టి, మా మురళీ ఇద్దరూ కలిసి, ఈ రాష్ట్రంలో సహజవనరుల దోపిడీకి వ్యతిరేకంగా ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండు, మూడు ప్రాంతాలలో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రజాసంపదను, ప్రజలకు కట్టబట్టే దాంట్లో మొట్టమొదటి అడుగు వేసిన ఈ తరుణంలో భట్టి గారు అనుకోకుండా డెప్యూటి స్పీకర్‌గా ఎన్నిక కావడం జరిగిందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ ఆ కార్యక్రమాన్ని కొనసాగించే ప్రక్రియలో తాను రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉంటూ ఆ పదవి ఇచ్చే అన్ని అధికారాలని, అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని నేను రిక్వస్ట్ చేస్తున్నాను. అంతేకాకుండా, భట్టి చక్కటి వ్యూహ కర్త. ఏమీ లేని చోట కూడా ఏదైనా పుట్టించగలడు. ఖమ్మం జిల్లాలోని ఎం.ఎల్.సి ఎలక్షన్స్‌లో ఓట్లు తక్కువ ఉన్నా అత్యధిక ఓట్లతో గెలిచిన వాడు. తక్కువ ఓట్లున్నాయి ఆ రోజున. రెండు సార్లు ఎన్నికలు జరిపితే రెండు సార్లూ అత్యధికంగానే గెలిచిన వాడు భట్టి. ఇప్పటికిప్పుడు కూడా 164 ఓట్లు పొందిన వాడు భట్టి. కాబట్టి ఏమీ లేని చోట గాని, తక్కువ ఉన్న చోట గాని ఏమైనా పుట్టించగల చాకచక్యం ఉన్న వాడు భట్టి కాబట్టి ఈ సభ ద్వారా, ఈ సభలోని అనేక మంది ప్రజాపక్షపాతుల యొక్క సహకారంతో, వారిని సమన్వయం చేసుకుంటూ వారి అధ్యక్షతన జరగబోయే ఈ అసెంబ్లీ సమావేశాలలో ప్రజల కోసం ప్రజల జీవితాల్లో మంచిని నింపడం కోసం తన యావచ్ఛక్తిని వినియోగించాలని కోరుకుంటున్నాను. అంతేకాకుండా, మంచి మార్పుకు కృషి చేస్తున్న ఈ ప్రభుత్వం తీసుకోబోయే అనేక చర్యలకు వారి యొక్క విచక్షణా పూరితమైన విషయాలను ఇవ్వడంతోబాటుగా అన్ని పక్షాలను సమన్వయం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిజంగా కష్టపడే వారి కోసం, అవసరమైన వారి కోసం మన సహాయాన్ని ఎదురుచూసే వారి కోసం ఈ సభను, ఈ సభ శక్తి సామర్థ్యాలను వినియోగించుకోవడానికి

తన వంతు కృషి చేయాలని, చేస్తారని నమ్ముతూ మిత్రుడికి మరొకసారి మన : పూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రాంరెడ్డి వెంకట్‌రెడ్డి (ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖా మంత్రి): అధ్యక్షా, ఈనాడు మీరు డెప్యూటి స్పీకర్‌గా ఎన్నిక కావడంతో జిల్లా ప్రజలెంతో సంతోషంగా ఉన్నారు. దానికి కారణం తెలియనిది కాదు. మీ కుటుంబం కూడా రాజకీయ పరంగా, ఆ జిల్లాతోబాటు రాష్ట్రంలో ఉన్న మిగిలిన జిల్లాలలో అనేక కార్యక్రమాలను చేపట్టింది. మీరు ఖమ్మం జిల్లా వైరా మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఒక మామూలు దళిత కుటుంబలో పుట్టిన వారు. ఆనాడు మీ అన్న గారైన మల్లు అనంతరాములు గారు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా, ఏ.ఐ.సి.సి సెక్రటరీగా ఉన్నప్పుడు ప్రత్యేకంగా రాజీవ్‌గాంధి గారి మన్ననలు పొందారు. ఆ కుటుంబం నుండి ఈనాడు మీరు ఉప సభాపతి కావడం ఆనందదాయకం. ఈ విషయంలో అధిష్టానంతోబాటు, ముఖ్యమంత్రి గారు మంచి చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి గారికి జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను, అధిష్టానానికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నాను. అధిష్టాన వర్గం కూడా యువకులకు ప్రాధాన్యతనిచ్చే క్రమంగా యువకుడైన కిరణ్‌కుమార్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిని చేయడం జరిగింది. అదే విధంగా నాదెండ్ల మనోహర్ గారిని స్పీకర్‌ని చేసినందుకు, మిమ్మల్ని ఉప సభాపతిగా చేసినందుకు ముఖ్యమంత్రి గారికి, అధిష్టాన వర్గానికి మరొకసారి ధన్యవాదాలు చెబుతున్నాను. మొట్టమొదటి సారి మీరు ఖమ్మం జిల్లా ఎం.ఎల్.సిగా పోటీ చేసినప్పుడు కీర్తిశేషులు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు నాకు బాధ్యతలను అప్పజెప్పడం జరిగింది. వాస్తవానికి ఆనాడు మనకు తక్కువ ఓట్లు ఉన్నాయి. తెలుగుదేశం, వామపక్ష పార్టీల మీద పోటీ చేసినప్పుడు అనాడే మనం నిరూపించుకున్నాం. "ఒట్టి భట్టి కాదు గట్టి భట్టి " అని ఆనాడే ప్రజలు అన్నారు. అదే విధంగా మధిర నియోజకవర్గం నుండి దాదాపు నాలుగుసార్ల నుండి ప్రతిపక్షంలో ఉన్నటి వంటి వారే గెలవడం జరిగింది. మొన్నటి ఎన్నికల్లో, పట్టుదలతో, ఆ ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వారు, మీ మీదున్న మంచి నమ్మకంతో గెలిపించడం జరిగింది. మీరు వచ్చినప్పటి నుండి ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, రైతుల సమస్యలను అనేక సార్లు పరిష్కరించారు. ఆ నియోజకవర్గం ప్రజలు కూడా ఈనాడు చాలా సంతోషంగా ఉన్నారు. జిల్లా ప్రజల తరపున మీకు, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో మీకు మంచి పేరు ప్రఖ్యాతలు లభించాలని, జిల్లాకు కూడా మంచి పేరు తేవాలని మనఃస్పూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు ( గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి): అధ్యక్షా, మీరు ఈ రోజు డిప్యూటి స్పీకర్‌గా ఎన్నిక కావడం అనేది నిజంగా అదృష్టంగా మేము భావిస్తున్నాను. ఈ సభ ద్వారా ఈ రోజు రెండు ప్రధానమైన నిర్ణయాలు జరిగాయి. మొదటిది, శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పీకర్ అవడం, రెండవది మీరు డెప్యూటి స్పీకర్ అవడం. ఈ రెండు నిర్ణయాలలో ఉన్న సారుప్యతని ఈ సభ అంతా గుర్తించింది. ఈ సభ ద్వారా మంచి సందేశం... మీ ఇద్దరూ యువకులైనా, ఎంతో బ్యాలెన్స్‌డ్‌గా ఉండే మనుషులు. అన్ని పక్షాలను సమానంగా చూసే నైపుణ్యం ఉన్నటువంటి వ్యక్తులు. మీ ఇద్దరూ స్పీకర్‌గా, డెప్యూటి స్పీకర్‌గా ఎలక్ట్ అవడం ద్వారా ఈ సభ యొక్క గౌరవం పెరిగింది. ఈ నిర్ణయంలో ముఖ్యమంత్రి గారి అదే విధంగా ఇతర నాయకుల ఆలోచనని ప్రశంసిస్తున్నాను. మీరు గాని, నేను గాని పేద వర్గాల నుండి వచ్చిన మనలాంటి వాళ్లం గుర్తుంచుకోవలసిన విషయం ఒకటి ఉంది. మనందరికీ ఒకటే ఆదర్శం. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలు, పార్లమెంట్, అసెంబ్లీల ద్వారా ఒక సందేశం ఇవ్వాలి. ఈ దేశంలో అణగారిన వర్గాలకు మనం ప్రతి సందర్భంలోనూ ఒక సందేశం ఇవ్వాలి. వాళ్లను కాపాడుతున్నాము, వాళ్ల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామనే ఒక

సందేశం మనకున్న హోదాల ద్వారా, మనకున్న అవకాశాల ద్వారా పంపించాలని మీ యొక్క మిత్రుడిగా నేను కోరుకుంటున్నాను. మనందరికీ అంబేద్కర్ గారు ఆదర్శం. అంబేద్కర్ గారు, ఆయన చనిపోయే వరకూ తపన పడింది ఒకే అంశం పైన. అదేమిటంటే, ఇన్‌స్టిట్యూషన్స్ బాగుండాలని. ఇన్‌స్టిట్యూషన్స్ స్ట్రెంగ్తెన్ అయితే పేద వాడికి న్యాయం జరుగుతుంది. ప్రజాస్వామ్యంలో అరవై సంవత్సరాల నుండి జరుగుతున్న ప్రక్రియ ఏమిటంటే, ఇన్‌స్టిట్యూషన్స్ ఎంత ముందుకు పెరుగుతున్నాయో, వాటి డైల్యూషన్ కూడా ఒక పక్క జరుగుతుంది. కాబట్టి మీరు ఈ సభ ద్వారా, ఈ ఛైర్ ద్వారా, ఈ పదవి ద్వారా ఆ ఇన్‌స్టిట్యూషన్స్ స్ట్రెంగ్తెన్‌కి కృషి చేయండి. దయచేసి అంబేద్కర్ వారసత్వాన్ని మీరు కాపాడండని నేను మిత్రుడిగా కోరుకుంటున్నాను. మీరు ఈ హోదాకు రావడంతో దళిత ప్రజానీకం అంతా సంతోషిస్తున్నారు. మీ కుటుంబం యొక్క నేపథ్యం గురించి వెంకటరెడ్డి గారు చెప్పారు. అనంతరాములు గారు, మల్లు రవి గారు మీ కుటుంబం అంతా కాంగ్రెస్ పార్టీకి ఎలా సేవ చేసారో మాకు తెలుసు. కాబట్టి మీకున్న ప్రతి అవకాశాన్ని ఆ అంబేద్కర్ స్ఫూర్తితో పేద వర్గాల వారికి ఒక స్థైర్యం వచ్చే విధంగా పనిచేయాలని నేను ఆహ్వానిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.20

శ్రీ జోగి రమేష్ (పెడన)ః అధ్యక్షా, నాకు చాలా సంతోషంగా ఉన్నది. 13వ శాసన సభలో యువతకు ప్రతినిధులుగా స్పీకర్, డెప్యూటీ స్పీకర్‌ల ఎన్నిక శాసన సభలోని 150 మంది పైచిలుకు ఉన్న యువతకు స్ఫూర్తిదాయకంగా ఉన్నదని ఈ సందర్భంగా స్పీకర్ గారిని, డెప్యూటీ స్పీకర్ గారిని అందరి తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. 13వ శాసన సభలో మీరు చీఫ్ విప్‌గా ఏన్నికైన తర్వాత శాసన సభ్యులందరి ఆలోచనా విధానానికి అనుగుణంగా ఆ రోజు స్వర్గీయ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వంలో ఓరియెంటేషన్ క్లాసులు పెట్టి కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులందరు సభలో ఏ విధంగా నడుచుకోవాలనే మంచి విధానం మీరు తెలియచెప్పారు. అట్లాగే ఈ రోజు మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నికై యువతకు ప్రతినిధులుగా ఈ సభలో ఉన్న 150 మంది పైచిలుకు ఉన్న యువతకు మంచి స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆశిస్తూ మీకు అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్)ః అధ్యక్షా, ఈ రోజు మీరు ఉప సభాపతిగా ఎన్నిక కాబడి సభను నిర్వహించడాన్ని, మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినమీకు అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు మీకు ఈ అవకాశం మాజిక నేపథ్యమో, ప్రాంత నేపథ్యమో కాకుండా మీ సామర్థ్యాన్ని కొలబద్దగా తీసుకుని మాత్రమే మీకు ఈ అవకాశం వచ్చిందని నమ్మే దాంట్లో నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. ఖచ్చితంగా మా అందరి నమ్మకాన్ని కూడా మీరు నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నాను. అదే విధంగా ఈ రాష్ట్రంలో మల్లు అనే పేరు దాదాపుగా రాజకీయం పట్ల అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ తెలుసు. ముఖ్యంగా పాలమూరు జిల్లా ప్రజలు మీ కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకుని చూసుకున్నాను. రాజకీయంగా అన్ని సందర్భాలలో మీ కుటుంబం పక్కన పాలమూరు జిల్లా నిలబడి ఉన్నది.

పాలమూరు జిల్లా ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియా. అదే విధంగా ఆ జిల్లా ప్రజలు త్రాగు నీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారు కాబట్టి ఆ ప్రాంతానికి మీ వంతు సహకారాన్ని అందించి అక్కడి ప్రజలను ఆదుకోవడానికి ఇదొక సందర్భంగా తీసుకొని ఖచ్చితంగా పాలమూరు జిల్లాలోని సమస్యల పట్ల మీరు ప్రత్యేకమైన దృష్టి పెడతారని నేను ఆశిస్తున్నాను. అదే విధంగా పిటిషన్స్ కమిటీ, ఎన్విరాన్‌మెంట్ కమిటీ వంటివన్నీ మీ ఆధ్వర్యంలో జరుగుతాయి కాబట్టి గతంలో నాదెండ్ల మనోహర్ గారు పిటిషన్స్ విషయంలో ఏ

విధంగా నిక్కచ్చిగా సమస్యల పరిష్కారానికి కృషి చేశారో భవిష్యత్తులో మీవైపు నుంచి కూడా అదే రకమైన సహకారం ఉంటుందని నేను ఆశిస్తున్నాను.

ఇంకొకటి సభలో సభ్యులకు మంత్రులు గాని, మిగతావారు గాని ప్రభుత్వం వైపు నుంచి వచ్చే అష్యూరెన్స్‌లు ఏ విధంగా అవి అమలు జరగడం లేదు, తిరిగి వాటి గురించి మాకు చెప్పడం లేదు, కనీసం వాటి గురించి మాకు సమాచారం కూడా ఇవ్వడం లేదు. అదే విధంగా జీరో అవర్‌లో ఏదైనా అంశం ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా మంత్రులు మేం నోట్ చేసుకుంటున్నామంటున్నారు గానీ వాటి గురించి మాకెలాంటి సమాచారం రావడం లేదు. వాటి మీద పరిష్కారం కూడా చూపడం లేదు కనుక వీటి మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ఆశిస్తున్నాను. అదే విధంగా ఈ సభలో దాదాపుగా 140 మంది మొదటిసారి ఎన్నిక కాబడ్డ సభ్యులున్నారు. మీరు కూడా మాలో ఒకరు. ఎందుకంటే సభలో 50% మొదటిసారి ఎన్నిక కాబడిన సభ్యులున్నారు కాబట్టి ఖచ్చితంగా వాళ్లందరిని కూడా దృష్టిలో పెట్టుకుంటారని ఆశిస్తున్నాను.

చివరగా స్పీకర్, డెప్యూటీ స్పీకర్ మరియు ఇక్కడున్న స్టాఫ్‌కి మధ్యన కొంచెం కమ్యూనికేషన్ గ్యాప్ ఉన్నదని ఈ రోజు ఇచ్చిన బులెటిన్ గాని ఇంకొకటి గాని చూస్తే అనుకునే అవకాశం ఉన్నది. అదే కాకుండా స్పీకర్ హౌస్ నుంచి మాకు ఒక ఐ.డి కార్డు ఇష్యూ చేశారు. ఇందులో కూడా స్పెల్లింగ్ తప్పులున్నాయి. 13th Legislative Assembly అంటే Assebbly అని చేశారు. అంటే ప్రభుత్వం అధికారికంగా సభ్యులకిచ్చే ఐ.డి కార్డుల మీదనే ఇట్లాంటి స్పెల్లింగ్ మిస్టేక్స్ ఉన్నాయంటే ఏ రకంగా ఇక్కడ పని జరుగుతున్నాయనేది మీరు దృష్టిలో పెట్టుకుని సరిదిద్దుతారని ఆశిస్తున్నాము. మావైపు నుంచి ఖచ్చితంగా నూటికి నూరు శాతం సహకారం ఉంటుంది. అదే విధంగా సభలో వచ్చే సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా మీ సహకారం కూడా ఉంటుందని, సభలో కేవలం రైట్ సైడే చూడకుండా అప్పుడప్పుడు లెఫ్ట్ సైడ్ కూడా చూస్తే కొన్ని సమస్యలను సంపూర్ణ స్థాయిలో మీ దృష్టికి తీసుకురావడానికి వస్తుందని అనుకుంటున్నాను.

ఈ సభలో ఒక మంచి వాతావరణం కనిపిస్తున్నది. విప్‌లు అయిన వారికి తొందరగా ప్రమోషన్ వస్తుంది. అదే విధంగా విప్‌ల నుంచి డెప్యూటీ స్పీకర్, స్పీకర్‌గా కూడా ప్రమోషన్ వస్తుంది. డెప్యూటీ స్పీకర్ స్పీకర్ అయ్యారు, స్పీకర్‌గా ఉన్నవారు ముఖ్యమంత్రి అయ్యారు. మరొక్క ఆరు నెలలలో డెప్యూటీ స్పీకర్ స్పీకర్ అవుతారని, స్పీకర్ గారేమో ఆ తర్వాత ఛైర్‌లోకి వెళతారని మేమంతా ఆశిస్తున్నాం . ఆరు నెలలలో ఇవన్నీ జరిగితే తప్పనిసరిగా మిమిల్ని అభినందిస్తాము.

డా.జె. గీతారెడ్డిః అధ్యక్షా, ఈ రోజు మిమ్మల్ని శాసనసభ ఉప సభాపతిగా ఎన్నుకోవడం మాకందరికీ చాలా ఆనందకరంగా ఉన్నది, మా అదృష్టంగా భావిస్తున్నాము. దళిత వర్గానికి చెందిన మీకు ముఖ్యమంత్రిగారు ఉప సభాపతిగా ఇవ్వడమంటే ఒక సామాజిక న్యాయం జరుగుతుందనే ఆశ మా అందరిలో చిగురిస్తోంది. అందులోనూ ఈ రోజు ఎన్నికైన మీరిద్దరూ యువ నేతలు కాబట్టి మన పార్టీలో యువతకు మంచి అవకాశాలుంటాయని ముఖ్యమంత్రి గారు ఒక మంచి మెసేజ్ పంపించారు. మిమ్మల్ని నేను చాలా కాలంగా చూస్తున్నాను. మల్లు అనంతరాములు గారి టైం నుంచి కూడా తెలిసిన వ్యక్తి మీరు. అలాగే మీ సోదరుడు మల్లు రవి కూడా మాకందరికీ తెలిసిన వ్యక్తి. వారి అడుగుదాడలలో నడుస్తూ మీరు కూడా ఫస్ట్ టైం ఎమ్మెల్సీగా మిమ్మల్ని చూసినప్పుడు చాలా చురుగ్గా పాల్గొనేవారు. అంతే కాకుండా ఇక్కడికి ఎమ్మెల్యేగా ఎన్నికై వచ్చిన తర్వాత కూడా చీఫ్ విప్‌గా పదోన్నతి రావడం, దానిని కూడా మీరు చక్కగా నిర్వహిస్తూ సభ్యులందరికీ

సబ్జెక్టువైజ్‌గా నాలెడ్జ్ ఇస్తూ వారందరితో కూడా మాట్లాడించడం అది కూడా ఒక చక్కటి చర్యగా భావించి మీరు అందరి మన్నలను పొందారని మిమ్మల్ని అభినందిస్తున్నాను. అందరు సభ్యులు చెప్పినట్లుగా మీరిద్దరూ యువకులే కాబట్టి మీకున్న ర్యాపోర్ట్‌తో ఈ పదవులలో కూడా బాగా రాణించి ఇక్కడ కూడా తప్పనిసరిగా మన్ననలను పొందుతారు. దళిత వర్గాలకున్న సమస్యలపై కూడా మీరు అందరికీ అవకాశమివ్వాలని కోరుతున్నాను. మీకు ఎన్నో సమస్యలొస్తుంటాయి, వాటన్నింటిని పరిష్కరించే విధంగా ప్రతి ఒక్కరూ మీకు సహకరించి ఈ సభా గౌరవాన్ని తప్పకుండా కాపాడే విధంగా చూస్తామని చెబుతూ నేను ముగిస్తున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (రాజాం ఎస్.సి.)ః అధ్యక్షా, మిమ్మల్ని డెప్యూటీ స్పీకర్‌గా అందరు సభ్యులు సపోర్ట్ చేసి ఎన్నుకున్నందుకు మా అందరి తరఫున అభినందనలు. మీరు ఖమ్మం జిల్లా వైరాలో పుట్టడం, జిల్లా పరిషత్ స్కూల్‌లో చదవడం, ఎమ్.ఏ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదవడం అలాగే అన్ని భాషలలో అనర్గళంగా మాట్లాడటం తద్వారానే మొన్న ఎలక్షన్స్‌లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చీఫ్ విప్ కావడం, చీఫ్ విప్‌గా అందరి మందిలో ఉండటానికి కారణం కూడా మీరు అందరిలో చాకచక్యంగా ఉండటమే. కలుపుగోలు తనం వంటివన్నీ మీ దగ్గర విప్‌గా ఉండి మేం నేర్చుకోవడం జరిగింది. ఎక్కువగా మీరు బడుగు బలహీన వర్గాల గురించి, హరిజన, గిరిజనుల గురించి, మైనారిటీల గురించి ఎప్పుడు కూడా ఎమ్మెల్యేలతో గాని మినిస్టర్లతో మాట్లాడం, వారి హక్కులను కాపాడటానికి కృషి చేయడం చాలాసార్లు నేను స్వయంగా చూడటం జరిగింది. మీరు చాలా మందికి ఇన్స్పిరేషన్. అతి తక్కువ టైంలో అందరి మన్ననలు పొందడం చాలా సంతోషం. అలాగే గౌరవ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి గారు ఈ సభను సజావుగా నడపాలని నాదెండ్ల మనోహర్ గార్కి మీకు మంచి అవకాశం ఇవ్వడం జరిగింది. ఆదే విధంగా చాలా మంది కొత్త వారు ఎమ్మెల్యేలుగా రావడం జరిగింది. వారు ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. వారందరికి కూడా మీరు అవకాశం ఇచ్చి ప్రజా సమస్యలను తీర్చడానికి వీలురు కృషి చేయాలని, ఇంకా మంచి మంచి పదవులు అలంకరించాలని మిమ్మల్ని కోరుకుంటూ అదే విధంగా ఒక వారం రోజుల క్రితం **శాసనాల** గురించి మీతో నేను కూడా రావడం జరిగింది. మీ యొక్క అంకిత భావం, ప్రజలకు సహాయం చేయాలనే మీ కోరిక మీలో ఉన్నది. ఈ రోజు మీరు రాజ్యాంగబద్ధమైన స్థానంలో ఉన్నారు కాబట్టి అలాంటి పనులు చేయడానికి మేమందరం మీముందుంటాం. ఏది ఏమైనా అందరికీ ప్రజా సమస్యల పట్ల మాట్లాడటానికి శాసన సభలో మాట్లా,డటానికి మీరు అవకాశమిచ్చి ప్రజా సమస్యలు తీర్చాలని, అదే విధంగా భవిష్యత్తులో కూడా మీరు మంచి స్థానాన్ని పొందాలని కోరుకుంటూ మా అందరి తరఫున మీకు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.30

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః అందరికీ నమస్కారం. ముఖ్యంగా గౌరవ సభా నాయకులకు, గౌరవ ప్రతిపక్ష నాయకులకు, మిగతా రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్స్‌కి, నా తోటి శాసన సభ్యులందరికీ నా హృదయ పూర్వకమైన ధన్యవాదాలు, నమస్కారాలు తెలియచేసుకుంటున్నాను. ఒక అరుదైన అవకాశాన్ని ఈ సభలో ఉప సభాపతిగా నన్ను ప్రతిపాదించిన కాంగ్రెస్ పార్టీకి, పార్టీ అధినాయకత్వానికి అలాగే ఈ పోటీలో గెలిపించిన శాసన సభ్యులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సహకరించిన మిగతా ప్రతిపక్ష పార్టీల నాయకులకు, ఇతర రాజకీయ పార్టీల నాయకులకు ధన్యవాదాలు తెలియ చేసుకుంటున్నాను.

మానవ పరిణామంలో నాగరికత వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రజాస్వామ్య పద్ధతిలో వచ్చిన ప్రభుత్వాలనే మనం అత్యున్నతమైన ప్రభుత్వాలుగా గుర్తిస్తున్నాం. ఈ ప్రభుత్వాల్లో అత్యున్నతమైనది ఈ చట్ట సభ. ప్రజల యొక్క అవసరాలు, ఆకాంక్షలు, కోరికల మేరకు వారి ప్రతినిధులుగా మనల్ని గెలిపించుకుని మనల్ని ఇక్కడకు పంపిస్తున్నారు. కాబట్టి ఆ విధంగా పంపించిన ప్రజల యొక్క అవసరాలను ఈ చట్ట సభలో పెద్దయెత్తున మనం చర్చించి వారి కోరికలను ప్రభుత్వ పరంగా తీర్చడం కోసం తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకోవడం కొరకు, పెద్ద యెత్తున పనిచేస్తామనే ఆశతో, భావనతో మనల్ని ఇక్కడకు పంపిస్తున్నారు. వారి ఆశలను, భావాలను, కోరికలను పెద్ద యెత్తున మనం మనస్సులో పెట్టుకుని ఇక్కడ ఉన్న ప్రతి ప్రజా ప్రతినిధి వారి కోసం పనిచేస్తూ వచ్చాం. భవిష్యత్తులో కూడా అదే విధంగా వారి అవసరాల కోసం పని చేయడం కొరకు ఈ సభా సమయాన్ని ఏ ఒక్క నిమిషం కూడా వృథా కానీయకుండా కేవలం ప్రజల అవసరాలను మాత్రమే మన మనస్సులో పెట్టుకుని ప్రతి నిమిషాన్ని వారి కోసమే వెచ్చిస్తూ వారి అవసరాలను తీర్చడం కొరకు అర్థవంతమైన చర్చలతో మనం ఈ సభను ముందుకు నడిపించుకుంటూ పోదామని తెలియచేస్తున్నాను. ఈ సభను నడిపించడం కొరకు మీ అందర్ని సహకరించవలసిందిగా అభ్యర్థిస్తూ, అలా సహకరిస్తారని ఆశిస్తూ మరొక్కసారి మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

ఈ సభలో అనేక మంది మహా మహులున్నారు. అపారమైన అనుభవం కలిగిన వారున్నారు. అనేక సార్లు శాసన సభకు ఎన్నికైన వారున్నారు. మీ అందరి అభిప్రాయాలు, మీ అందరి ప్రవర్తన కొత్తగా వచ్చినటువంటి శాసన సభ్యులందరిపైన ప్రభావం పడే అవకాశం ఉంది కాబట్టి మీరు ఇన్స్పిరేషన్‌గా, మీరు రోల్ మోడల్‌గా ఉండే విధంగా మీరందరూ మార్గదర్శకంగా ఉండాలని, మీ సహకారాన్ని అర్థిస్తూ మరొకసారి మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేసుకుంటూ, with the consent of the House, the House is adjourned sine die.

(The House then adjourned sine die at 1.35 pm)